FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో
ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం,
మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి
మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట,
జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్
పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :115 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ సోమవారం- 15 -డిసెంబర్ - 2025

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా
# నితిన్ నబీన్



- ★బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ నియామకం
- ★నియామకాన్ని ఖరారు చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు
- ★ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్
- ★వెంటనే నియామకం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన పార్టీ

## బ్యాలెట్ పేపర్ ఎలక్షన్స్‌లో పోటీ చేయండి'
# బీజేపీకి ప్రియాంక గాంధీ సవాల్

- 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్'- ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ మహా ర్యాలీ
- ధర్నాలో పాల్గొన్న రాహుల్‌గాంధీ, ఇతర ఏఐసీసీ నేతలు
- భారతీయులు దీనికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.



ఢిల్లి : బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆదివారం తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ సర్కార్? దేశంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. భారతీయులు దీనికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎన్నికలు న్యాయబద్ధంగా జరగడం లేదని, ఓటు చోరీ జరుగుతున్నా, ఎన్నికల్లో బహిరంగంగా డబ్బులు పంచిపెడుతున్నా, ఈసీ కళ్లు మూసుకుంటోందని అన్నారు. దమ్ముంటే బీజేపీ బ్యాలెట్ పేపర్ ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. కానీ అలా చేస్తే వారు ఎన్నటికీ గెలవరని అందరికీ తెలుసని అన్నారు. బిహార్?లో ఓడిపోయినందుకు నిరుత్సాహపడవాల్సిన అవసరం లేదని,

## మోదీ, అమిత్ షా కలిసే ఓట్ చోరీ
# సత్యమే అన్నింటి కంటే ముఖ్యం

రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ మహాధర్నా- రాహుల్ గాంధీ హాజరు

"మోదీ, అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని దేశంలోని ప్రతి ఒక్కరికీ తెలుసు.



ఢిల్లి : నరేంద్ర మోదీ, అమిత్‌షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ విషయం అందరికీ తెలుసని అన్నారు. ఎన్నికల సంఘం బీజేపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని ఆరోపించారు. ఈ మేరకు ఓట్ చోర్-గద్దీ ఛోడ్ పేరు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహా ధర్నాలో పాల్గొన్న రాహుల్ గాంధీ, ఆదివారం పలు వ్యాఖ్యలు చేశారు. "మోదీ, అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని దేశంలోని ప్రతి ఒక్కరికీ తెలుసు. మిగతా..2లో

## ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే
# ప్రయత్నం జరుగుతోంది



- ★ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నారని కవిత ఆరోపణ
- ★హైదరాబాద్‌లో 7500 బస్సులను 3500కు తగ్గించారని విమర్శ
- ★జనంబాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి సమస్యల గుర్తింపు
- ★అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్

## ఓట్ చోరీ, ఎస్ఐఆర్ ద్వారా అక్రమంగా
# గెలవాలని బీజేపీ చూస్తోంది

- ఢిల్లీలో 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' పేరుతో కాంగ్రెస్ పార్టీ మహా ర్యాలీ
- ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



వివరాలు 2లో..

హైదరాబాద్: : రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'ఓట్ చోర్-గద్దీ ఛోడ్' పేరుతో ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్? రెడ్డి ప్రసంగించారు. 240 సీట్లకు పరిమితం చేశారు : 'మహాత్మా గాంధీ, అంబేద్కర్ రాజ్యాంగ రచన టైంలో రాజ్యాంగ సభలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు విషయమై చర్చిస్తున్నప్పుడు ఆరెస్సెస్ సిద్ధాంతకర్త ఎం.ఎస్ గోల్వాల్కర్ తదితరులు వారికి ఓటు హక్కు ఇవ్వొద్దన్నారని తెలిపారు. కానీ గాంధీ, అంబేద్కర్ వారికి ఓటు హక్కు కల్పించినందున ఈ దేశంలో ప్రభుత్వం ఏర్పాటులో వాళ్లు కూడా భాగస్వాములవుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలంతో

## కేసీఆర్‌కు హరీశ్‌రావుతో ప్రమాదం..
# జాగ్రత్తగా ఉండాలి



- ఏ క్షణంలోనైనా హరీశ్ వెన్నుపోటు పొడుస్తారని హెచ్చరిక
- కేటీఆర్ సోషల్ మీడియాను డబ్బుతో నడిపిస్తున్నారని ఆరోపణ
- మంత్రి పదవిపై ఆసక్తి లేదు.
- టీపీసీసీ అధ్యక్షుడిగానే సంతోషమంటూ వ్యాఖ్య
- హైదరాబాద్ అభివృద్ధిపై సీఎం రేవంత్‌కు స్పష్టమైన విజన్ ఉందన్న టీపీసీసీ చీఫ్

# నూతన సంవత్సర వేడుకలకు పోలీసుల ఆంక్షలు





పబ్‌లు, హెుటళ్లు, బార్?ల నిర్వాహకులు 15 రోజుల ముందే దరఖాస్తు చేసుకోవాలని పోలీసుల సూచన

గైడ్‌లైన్స్ జారీ చేసిన హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్

హైదరాబాద్: : హైదరాబాద్ నగరం నూతన సంవత్సర వేడుకలకు సిద్ధం అవుతోంది. ఈసారి మరింత వినూత్నంగా కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు నగరవాసులు ఎదురుచూస్తున్నారు. అయితే నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా పలు కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు స్టార్? హెుటళ్లు, క్లబ్?లు, బార్?లకు కొన్ని నిబంధనలు విధించారు. మిగతా..2లో

# సిడ్నీ బీచ్‌లో ఉగ్రదాడి- కాల్పుల్లో 11 మంది మృతి- 29 మందికి గాయాలు



## ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో జరిగిన ఘటన

ఢిల్లి : ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఇద్దరు సాయుధ దుండగులు బీభత్సం సృష్టించారు. బాండీ బీచ్‌లో పర్యాటకులు ఉల్లాసంగా గడుపుతున్న సమయంలో బీచ్‌లోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. దీంతో వందల మంది పర్యాటకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. ఈ క్రమంలో దుండగులు జరిపిన కాల్పుల్లో 11 మంది మృతిచెందారు. 29 మంది గాయపడ్డారు. ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 6.30 గంటల సమయంలో కాల్పులు కలకలం రేపాయి. కాల్పులు మొదలైన వెంటనే అక్కడున్నవారు నేలపై పడిపోవడం, దాక్కోవడం, కొందరు సముద్రం వైపు పరుగులు తీయడం వంటి దృశ్యాలు చోటుచేసుకున్నాయి.

**నల్లటి దుస్తులు ధరించిన ఇద్దరు దుండగులు!**

## జగన్ పాలనలో
# రాష్ట్రం అస్తవ్యస్తం



- ★వైసీపీ అధినేత జగన్‌పై మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు
- ★జగన్ హయాంలో ఏపీ అభివృద్ధి అస్తవ్యస్తంగా మారిందని ఆరోపణ
- ★రాప్తాడు నియోజకవర్గంలో చెరువుకు జలహారతి ఇచ్చిన సునీత
- ★చంద్రబాబు పాలనలోనే గ్రామాలకు నీళ్లు అందుతున్నాయని వెల్లడి
- ★ప్రస్తుత పాలనతోనే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని వ్యాఖ్య

# ఢిల్లీ బయలుదేరనున్న మంత్రి లోకేశ్

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ న్యూఢిల్లీ పర్యటన ఖరారైంది.

ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో ఆయన సమావేశం కానున్నారు.





అమరావతి, డిసెంబర్ 14: ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటన ఖరారైంది. సోమవారం అంటే.. డిసెంబర్ 15వ తేదీన ఆయన ఢిల్లీలో పర్యటించనున్నారు. కేంద్ర ఐటీ, రైల్వే శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి నారా లోకేశ్ వేర్వేరుగా సమావేశం కానున్నారు. ఏపీకి చెందిన పలు సమస్యలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రుల దృష్టికి లోకేశ్ తీసుకెళ్లనున్నారు. అలాగే కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను సైతం లోకేశ్ కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సోమవారం ఉదయం విజయవాడ నుంచి ఢిల్లీకి మంత్రి లోకేశ్ చేరుకోనున్నారు. కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం మంత్రి నారా లోకేశ్.. న్యూఢిల్లీ నుంచి నేరుగా విశాఖపట్నం చేరుకోనున్నారు. మంగళవారం విశాఖపట్నంలో జరిగే పలు కార్యక్రమాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొనున్నారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు సైతం డిసెంబర్ 19వ తేదీన న్యూఢిల్లీలో పర్యటించనున్నారు. అందుకోసం డిసెంబర్ 18వ తేదీ సాయంత్రం విజయవాడ విమానాశ్రయం నుంచి నేరుగా ఢిల్లీకి చేరుకుంటారు. ఆ రాత్రి పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నట్లు సమాచారం. అలాగే ఆ మరునాడు సైతం పలువురు కేంద్ర మంత్రులను కలిసి.. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, పథకాలు అమలు కోసం ఆర్థిక సాయం తదితర అంశాలను వారి దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకు వెళ్తారని తెలుస్తోంది. అదీకాక డిసెంబర్ 19వ తేదీ పార్లమెంట్ శీతకాల సమావేశం ఆఖరి రోజు. దీంతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## అంధ మహిళా క్రికెటర్లకు గృహెూపకరణాలు
# పంపించిన పవన్ కల్యాణ్

- ★అంధుల మహిళా క్రికెట్ జట్టు సభ్యులు దీపిక, కరుణకుమారి ఇళ్లకు గృహెూపకరణాలు పంపించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ★పార్టీ నాయకుల ద్వారా చేరవేత





అమరావతి : అంధుల మహిళా ప్రపంచ క్రికెట్ కప్ గెలిచిన జట్టు సభ్యులు దీపిక, కరుణకుమారి ఇళ్లకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గృహెూపకరణాలు పంపించారు. ఆ క్రికెట్ జట్టుతో శుక్రవారం పవన్ భేటీ అయిన సంగతి తెలిసిందే. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

# కేసీఆర్‌కు హరీశ్‌రావుతో ప్రమాదం.. జాగ్రత్తగా ఉండాలి

హైదరాబాద్: మాజీ మంత్రి హరీశ్‌రావు విషయంలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ చాలా జాగ్రత్తగా ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్‌రావు ఏ క్షణంలోనైనా కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచే ప్రమాదం ఉందని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి కావాలనే ఆశ ఎవరికైనా ఉంటుందని హరీశ్‌ను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. ఈరోజు ఢిల్లీ పర్యటనలో ఉన్న మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేతలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్‌ఎస్‌కు భవిష్యత్తు ఉంటే కవిత ఎందుకు బయటకు వస్తారని ప్రశ్నించారు. మాజీ మంత్రి కేటీఆర్ తనకున్న డబ్బుతో సోషల్ మీడియాను మ్యానేజ్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాలేదని, వారు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, పార్టీ వ్యవహారాలపైనా మహేశ్ గౌడ్ స్పందించారు. కేబినెట్ ప్రక్షాళనపై కసరత్తు జరుగుతోందని, తుది నిర్ణయం అధిష్ఠానానిదేనని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవిపై ఆసక్తి లేదని, టీపీసీసీ అధ్యక్షుడిగానే ఎంతో సంతోషంగా ఉన్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ అభివృద్ధిపై స్పష్టమైన విజన్ ఉందని, హైదరాబాద్‌ను ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాబోయే ఏ ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ సునాయాసంగా గెలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోంది

హైదరాబాద్ : తెలంగాణలో ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత హైదరాబాద్‌లో బస్సుల సంఖ్యను 7500 నుంచి 3500కు తగ్గించారని కవిత ఆరోపించారు. కోటి మందికి పైగా జనాభా ఉన్న నగరంలో బస్సులు తగ్గించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ప్రజా రవాణా వ్యవస్థ లేకుండా హైదరాబాద్‌ను విశ్వనగరంగా ఎలా అభివృద్ధి చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్టోబర్ 25 నుంచి 'జనంబాట' పేరుతో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు కవిత వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో వీధికుక్కల బెడద ఎక్కువైందని, పారిశుద్ధ్య కార్మికుల కొరతతో చెత్త పేరుకుపోతోందని కవిత అన్నారు. సీతాఫల్‌మండి ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులతో పాటు, అంబర్‌పేట–ముషీరాబాద్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నగర ప్రజలకు కొండపోచమ్మ సాగర్ నుంచి తాగునీరు అందించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆమె కోరారు.

# జగన్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం: పరిటాల సునీత

అమరావతి: మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రంగా విమర్శించారు. ఆదివారం తన నియోజకవర్గంలో పర్యటించిన ఆమె, పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా కక్కలపల్లి గ్రామ చెరువుకు గ్రామస్తులతో కలిసి జలహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మీడియాతో మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు పాలనలోనే రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు సైతం నీరు అందుతోందని అన్నారు. ఆయన కృషితోనే చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయని, దీంతో రైతులు, గ్రామ ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని ఆరోపించారు. ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తోందని, ఆయన పాలనతోనే గ్రామాలు సస్యశ్యామలం అవుతున్నాయని పరిటాల సునీత పేర్కొన్నారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

ఢిల్లీ : భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బీహార్ మంత్రి నితిన్ నబీన్‌ను నియమిస్తూ బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ నియామకానికి ఆమోదం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. "బీజేపీ పార్లమెంటరీ బోర్డు, బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్ నబీన్‌ను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది" అని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రస్తుతం నితిన్ నబీన్ బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు ఆయనకు జాతీయ స్థాయిలో పార్టీ బాధ్యతలు అప్పగించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో ఈ నియామకం ముఖ్యమైనదిగా భావిస్తున్నారు. ఇప్పటివరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా కొనసాగిన సంగతి తెలిసిందే.

# ఓట్ చోరీ, ఎస్‌ఐఆర్ ద్వారా అక్రమంగా గెలవాలని బీజేపీ చూస్తోంది

ఉన్న నరేంద్ర మోదీ, అమిత్ షా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత వారి భావజాలాన్ని అమలు చేసేందుకు 400 సీట్లు కావాలని కోరుకున్నారని, బీజేపీకి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని రాహుల్ గాంధీ చెప్పడంతోనే దేశ ప్రజలు ఆ పార్టీని 240 సీట్లకు పరిమితం చేశారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేసే పోరాటంలో తెలంగాణ సిద్ధంగా ఉంది : అలా చేయబట్టే ఇవాళ రాజ్యాంగం రిజర్వేషన్లు ఉన్నాయని, అందుకే ఇప్పుడు ఎస్‌ఐఆర్ పేరుతో ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. నాడు పేదలు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీల కోసం గాంధీ, అంబేద్కర్ నిలబడినట్లే, ఇప్పుడు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిలుస్తున్నారని కొనియాడారు. మనం వారికి అండగా నిలవాలని కోరారు. ఎస్‌ఐఆర్ పేరుతో తొలుత ఓటరు కార్డు తొలగిస్తారని, తర్వాత ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ రద్దు చేస్తారని ఆరోపించారు. ఆ తర్వాత మనకు ఉన్న హక్కులన్నీ గుంజుకుంటారని తెలిపారు. ఈ సమస్య ఎన్నికలదో, కాంగ్రెస్ పార్టీదో కాదని, దేశ సమస్య అని, ఈ సమస్యకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేసే పోరాటంలో కలిసి సాగేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని ప్రకటించారు. దేశ ప్రజలంతా కలిసి రావాలని కోరుతున్నానని తెలిపారు. "ఎస్‌ఐఆర్, ఓట్ల చోరీ పేరుతో దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, పేదల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ రోజు గాంధీజీ, అంబేద్కర్ వారి కోసం నిలబడ్డారు. ఇప్పుడు రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గే ఈ జాతి ప్రజల కోసం నిలబడి మోదీ , అమిత్‌షాకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు . ఆ ఆర్‌ఎస్‌ఎస్, ఆ గోల్వాల్కర్ భావజాలన్ని ఓడించేందుకు రామ్‌లీలా మైదానంలో మనం ఇక్కడికి ఒకటిగా చేరాం. అక్కా, తమ్ముళ్లారా ఇది పోటీ కాదు. ఇది కాంగ్రెస్ సమస్య కాదు. ఈ సమస్య దేశానిది. దేశంలో పేదలది, దళితులది, ఆదివాసీ, మైనార్టీలది. ఈ సమస్య కోసం రాహుల్ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అందుకే రాహుల్‌కు మరింత బలాన్ని ఇచ్చి ఆయనకు అండగా నిలబడాలి. ఈ యుద్ధంలో రాహుల్‌గాంధీని దేశం గెలిపించాలి. లేకుంటే పేదల ఓటు హక్కును లాక్కుంటారు. ఆ తర్వాత ఆధార్‌కార్డ్ తొలగిస్తారు. రేషన్‌కార్డు తీసేస్తారు. భూములు, ఆస్తులను లాక్కుంటారు. ఆదివాసీలు సర్వం కోల్పోతారు. అందుకే మనమందరూ ఒక్కటై రాహుల్‌గారికి మద్దతుగా సైన్యంగా మారి మోదీకి వ్యతిరేకంగా పోరాడాలి. తెలంగాణ తరఫున మేము ఇక్కడికి వచ్చాము. మీరు మాతో పోరాడేందుకు సిద్ధమా?"

# బీజేపీ కార్యకర్తల మనోభావాలు మోడీ నోట..

కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్లే, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ఎదగక పోవడానికి కూడా అనేక కారణాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా ప్రభావాన్ని విస్తరించిన బీజేపీకి బలమైన జాతీయవాద నేపథ్యం ఉన్న తెలంగాణ మాత్రం ఇప్పటికీ రాజకీయ మిస్టరీగానే మిగిలింది. దీనికి ప్రత్యర్థుల బలం కంటే పార్టీ అంతర్గత విభేదాలు, నేతల స్వప్రయోజనాలు, కార్యకర్తల మనోభావాల పట్ల నిర్లక్ష్యమే ప్రధాన కారణాలుగా మారాయి.. విగ్రహాలపై ఆగ్రహాలు.. ఏల? %బ్రాదీ% విగ్రహం చుట్టూ చెలరేగిన తెలంగాణ భావజాల చర్చ ఇటీవల నరేంద్ర మోడీ తెలంగాణ ఎంపీల సమావేశంలో వారి ప్రవర్తన, రాష్ట్రంలో పార్టీ ఎదగకపోవడం, సరైన దిశలో ప్రతిపక్ష పాత్ర పోషించకపోవడం, నేతల మధ్య విభేదాలు, నూతన పార్టీ అధ్యక్షున్ని పరిగణలోకి తీసుకోకపోవడం లాంటి అంశాలపై ఘాటుగా ప్రస్తావించారనే వార్తలు కార్యకర్తల మనోభావాలకు నిదర్శనంగా నిలిచాయి.

కార్యకర్తల మనోభావాలకు గౌరవం లేదా ?

రాష్ట్రంలో దశాబ్దాలుగా నమ్మిన సిద్ధాంతంతో గ్రామ స్థాయిలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఆస్తులు పోగొట్టుకొని, త్యాగాలు చేసి వేల కుటుంబాలు పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తుంటే, నాయకులేమో సొంత ప్రయోజనాల కోసం ఎన్నికల్లో గెలిచి పార్టీ ఎటు పోతే మాకేంది? మాకు పదవులు వస్తే చాలు అన్న తరహాలో ప్రవర్తించడం అత్యంత బాధాకరం. సీనియర్ నాయకుడు సైతం ఎమ్మెల్యే టికెట్ కంటే ఎంపీ టికెట్ ఇస్తే చాలు మోడీ పేరుతో గెలిచి కేంద్రంలో మంత్రి పదవి పొందుతమని ఆలోచిస్తున్నారే తప్ప.. కార్యకర్తల త్యాగాలు దుర్వినియోగం కావద్దని గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రయత్నించడం లేదు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలుగా ఉన్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాల్సిన బాధ్యత తీసుకోకుండా పై పైన ప్రకటనలు చేస్తూ కార్యకర్తలకు, గ్రామాలకు దూరంగా వారు విహరిస్తుండడం పార్టీ పరిస్థితికి అద్దం పడుతుంది.

విభేదాలతో పార్టీ నాశనం..

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. నాయకుల మధ్య విభేదాల కారణంగా అధికారంలోకి రాకపోయినా ప్రధాన ప్రతిపక్షం స్థాయిలో నిలబడే అవకాశం ఉన్నప్పటికీ కుమ్ములాటలతో పార్టీ కొంప ముంచారు. లోక్ సభ ఎన్నికల్లో మోడీ పేరుతో ఎనిమిది మంది గెలిసినప్పటికీ వారి మధ్య సయోధ్య లేక ఒక్క అంశం

# మోదీ, అమిత్ షా కలిసే ఓట్ చోరీ- సత్యమే అన్నింటి కంటే ముఖ్యం

మొదటి పేజి తరువాయి

హరియాణా ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగింది. యూపీకి చెందిన బీజేపీ నేతకు హరియాణాలోనూ ఓటు ఉంది. ఓటరు జాబితాలోని అక్రమాలపై ఈసీని ప్రశ్నిస్తే జవాబు లేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి బీజేపీ కోసం పనిచేస్తున్నారు" అని రాహుల్ ఆరోపించారు. "విశ్వం సత్యాన్ని కాదు శక్తిని చూస్తుంది. ఎవరి దగ్గర శక్తి ఉంటే వారినే గుర్తిస్తుంది. ఇది మోహన్ భాగవత్ ఆలోచన. ఆర్.ఎస్.ఎస్. సిద్ధాంతం. మా సిద్ధాంతం, హిందుస్థాన్ సిద్ధాంతం, హిందూధర్మం సిద్ధాంతం, ప్రపంచంలోని అన్నిధర్మాల సిద్ధాంతాలు సత్యమే అన్నింటి కంటే ముఖ్యమని చెబుతాయి. కానీ సత్యానికి అర్థమే లేదని, అధికారమే అన్నింటి కంటే ముఖ్యమని మోహన్ భాగవత్ అంటున్నారు"

**రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేత**

ఓటు చోరీ కేవలం ఓటు చోరీనే కాదు రాజ్యాంగం ఆక్రమణ అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ కార్యకర్తల డీఎన్ఏలో సత్యం ఉందని, భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. తన పార్టీ సత్యం వైపు నిలబడుతుందని అన్నారు. నరేంద్ర మోదీ– ఆర్‌ఎస్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని చెప్పారు. వారి వద్ద 'అధికారం' ఉందని, అందుకే వారు 'ఓట్ల దొంగతనానికి' పాల్పడుతున్నారని



ఆరోపించారు. ఎన్నికల సమయంలో బీజేపీ రూ. 10,000 బదిలీ చేసిందని, అయితే ఎన్నికల సంఘం వారిపై ఎలాంటి చర్య తీసుకోలేదని గాంధీ ఆరోపించారు. సత్యానికి, అసత్యానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో, ఎన్నికల సంఘం బీజేపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని ఆరోపణలు చేశారు. మోదీ ఎన్నికల సంఘానికి రక్షణ కల్పించడానికి ఒక కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. తాము ఆ చట్టాన్ని మార్చి ఎన్నికల కమిషనర్లపై చర్య తీసుకుంటామని తెలిపారు.

దేశాన్ని కాపాడగలిగేది కాంగ్రెస్ మాత్రమే: ఖర్గే

మరోవైపు, ఓటు హక్కును, రాజ్యాంగాన్ని కాపాడటానికి 'ఓట్ల దొంగతనానికి' పాల్పడుతున్న బీజేపీని అధికారం నుంచి తొలగించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విరుచుకుపడ్డారు. ఓట్ చోర్–గద్దీ ఛోడ్ ర్యాలీలో పాల్గొన్న ఆయన, దేశాన్ని కాపాడగలిగేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. అందుకే కాంగ్రెస్ సిద్ధాంతాన్ని ఐక్యంగా బలోపేతం చేయడం ప్రతి భారతీయుడి కర్తవ్యం అని అన్నారు. "రాహుల్‌గాంధీ ఈ దేశం కోసం చేస్తున్న పోరాటాన్ని బలపర్చాల్సిన బాధ్యత మనపై ఉంది. ఆయనకు మద్దతు ఇవ్వకుంటే మీకు నష్టం, దేశానికి నష్టం. ఈ దేశాన్ని కాపాడాలంటే, రాజ్యాంగాన్ని రక్షించాలంటే మీకోసం మీరు పనిచేయాలి. మన సమస్యలపై రాహుల్, సోనియా, ప్రియాంక పోరాటం చేస్తున్నారు. మనమంతా ఏకమై వారి పోరాటాన్ని బలపర్చాలి. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలి."

మల్లికార్జున ఖర్గే

ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం దేశాన్ని నాశనం చేయడమేనని ఆరోపించారు. బీజేపీ వాళ్లు ద్రోహులు, నాటకాలు ఆడేవారని విమర్శించారు. అందుకే వారిని అధికారం నుంచి తొలగించాలని పిలుపినిచ్చారు. 140 కోట్ల మంది ప్రజలను కాపాడటం ముఖ్యమని తాను భావిస్తున్నట్లు తెలిపారు. అందుకే తన కొడుకు బెంగళూరులో ఆపరేషన్ చేయించుకుంటున్నా తాను వెళ్లకుండా ఈ ర్యాలీకి హాజరయ్యానని కాంగ్రెస్ అధ్యక్షుడు తెలిపారు.

# బ్యాలెట్ పేపర్ ఎలక్షన్స్‌లో పోటీ చేయండి'- బీజేపీకి ప్రియాంక గాంధీ సవాల్

మొదటి పేజి తరువాయి

ఓటు చోరీ ద్వారానే బీజేపీ గెలిచిందని దేశం మొత్తానికి తెలుసని ఆమె అన్నారు. దిల్లీలోని రామ్?లీలా మైదానంలో నిర్వహించిన ఓట్? చోరీ, గద్దీ ఛోడ్ ర్యాలీ సందర్భంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

**జ్ఞానేశ్ కుమార్ సమాధానం చెప్పాల్సిందే!**

భారతదేశ ఎన్నికల ప్రక్రియలో ప్రతి విషయం పలు అనుమానాలను రేకెత్తిస్తోందని ప్రియాంక గాంధీ అన్నారు. ప్రజల ఓటు హక్కును హరించడానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్?? సహా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్?బీర్? సింగ్ సంధు, వివేక్ జోషిలు కుట్ర పన్నారని ఆరోపించారు. దీనికి ఏదో ఒకరోజు కచ్చితంగా వారు ముగ్గురు సమాధానం చెప్పాల్సి వస్తుందని అన్నారు. అప్పుడు వారిని బీజేపీ కూడా రక్షించలేదని హెచ్చరించారు. "మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్? ఉన్న సమయంలో బిహార్?లోని ప్రతి మహిళకు రూ.10వేలు ఎన్?డీఏ సర్కార్ పంచింది. అయినా ఎన్నికల సంఘం పట్టించుకోలేదు. ఇది ఓటు చోరీ కాకపోతే మరేమిటి?" అని ప్రియాంక్ ప్రశ్నించారు.

**బీజేపీ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోంది!**

బీజేపీ ఓటు చోరీ ద్వారా ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూ, ప్రజల ఓటు శక్తిని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోందని హిమాచల్?ప్రదేశ్? ముఖ్యమంత్రి సుఖ్వీందర్? సింగ్? సుఖు విమర్శించారు. 'ఓటు చోరీ, గద్దీ చోడ్?' మెగా ర్యాలీలో ప్రసంగించిన ఆయన, ఓట్ల చోరీని అనుమతించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల బలంతో కాంగ్రెస్ ఇలాంటి దురాచారాలను అరికడుతుందని అన్నారు. 78 ఏళ్ల క్రితం దేశంలో ప్రజాస్వామ్యం ఏర్పడినప్పుడు, ప్రతి పౌరుడికి ఓటు హక్కు కాంగ్రెస్ కల్పించిందని సుఖు అన్నారు. ఈ హక్కును కాపాడడానికి కాంగ్రెస్ అనేక ఎన్నికల్లో గెలుపు, ఓటములు చవిచూసిందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన 'ఓట్? చోరీ, గద్దీ చోడ్?' అనే నినాదం ప్రజల హక్కులను పరిరక్షించడానికే అని, కానీ చోట్ల చోరీ ద్వారా ప్రజాస్వామ్యాన్ని కొనడం ద్వారా ప్రభుత్వాలు ఏర్పడ్డాయని సుఖు పేర్కొన్నారు. మరోవైపు, ఈ 'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సామాన్య ప్రజల నుంచి దాదాపు 6 కోట్ల సంతకాలను కాంగ్రెస్ పార్టీ సేకరించిందని కాంగ్రెస్ నేత రణదీప్? సుర్జేవాలా అన్నారు. ఓట్ చోరీ ఆరోపణలపై పోరాటాన్ని ఉద్ధృతం చేసిన కాంగ్రెస్ పార్టీ దిల్లీ రామ్‌లీలా మైదానంలో సభ నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం–ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల



ఫలితాలను తారుమారు చేస్తున్నాయనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సభ నిర్వహిస్తోంది. రామ్‌లీలా మైదానంలో జరుగుతున్న సభకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఇతర ముఖ్యనేతలు హాజరయ్యారు. దేశం నలుమూలల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు.

# నూతన సంవత్సర వేడుకలకు పోలీసుల ఆంక్షలు

మొదటి పేజి తరువాయి

15 రోజుల ముందుగానే అనుమతి తీసుకోవాలి : నూతన సంవత్సర వేడుకల నిర్వహణకు సంబంధించి హొటళ్లు, క్లబ్?లు, బార్?లకు నగర సీపీ సజ్జనార్? కీలక మార్గదర్శకాలు చేశారు. డిసెంబర్? 31వ తేదీ రాత్రి, జనవరి 1 హ్యాపీ న్యూ ఇయర్ వేడుకల నిర్వహణకు నక్షత్రాల హొటళ్లు(స్టార్? హొటళ్లు), క్లబ్స్, బార్ అండ్ రెస్టారెంట్స్, పబ్‌ల నిర్వాహకులు 15 రోజుల ముందుగానే తమకు దరఖాస్తు చేసుకుని అనుమతి తీసుకోవాలని సజ్జనార్ సూచించారు. నూతన సంవత్సర వేడుకలకు హాజరయ్యే వారికి ఇబ్బంది కలగకుండా, శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా రూల్స్ ప్రకారం ఏర్పాట్లు ఉండాలని స్పష్టంచేశారు.

**నిబంధనలివే :**

కార్యక్రమం జరిగే ప్రాంతంలో ప్రవేశం, బయటకు వెళ్లే మార్గాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలి గెస్ట్?ల భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు సిబ్బంది ఉండాలి పార్టీల్లో అశ్లీల డ్యాన్సులు, అసభ్యత ఉండొద్దు బహిరంగ ప్రదేశాల్లో లౌడ్‌స్పీకర్లు, డీజేలను రాత్రి 10 గంటలకు నిలిపివేయాలి ఇండోర్‌లో అర్ధరాత్రి 1 గంట వరకు తక్కువ శబ్దం(45 డెసిబుల్) సౌండ్ మాత్రమే ఉపయోగించాలి పార్టీల్లో బాణసంచాకు అనుమతి లేదు వెహికల్ పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేయాలి

పబ్‌లు, బార్లలో మైనర్లను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించకూడదు మత్తుపదార్థాలు(డ్రగ్స్?) విక్రయించినా, వాడినా కేసులు తప్పవు ప్రాంతం కెపాసిటీకి మించి పాస్‌లు/టికెట్లు/కూపన్లు ఇవ్వొద్దు

**బయటకు వచ్చాక బీకేర్?ఫుల్ :**

పైన వివరించిన వాటితో పాటు సీపీ మరికొన్ని సూచనలు కూడా చేశారు. బార్లు, పబ్?ల నిర్వాహకులు కస్టమర్స్‌ను సురక్షితంగా గమ్యం చేర్చేందుకు క్యాబ్స్, డ్రైవర్లను ఏర్పాటు చేయాలి మద్యం సేవించి




వెహికల్? నడుపుతూ పట్టుబడితే కేసు నమోదు చేస్తారు పట్టుబడిన వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తారు న్యాయస్థానం రూ.10వేల వరకు జరిమానా, 6 నెలల జైలుశిక్షను విధించొచ్చు నిబంధనలు ఉల్లంఘించిన వారి డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు లేదా పూర్తిగా సస్పెండ్ చేసే అవకాశం మైనర్లు బండి నడుపుతూ పట్టుబడినా, ప్రమాదానికి గురైనా ఓనర్?దే బాధ్యత బైక్?లకు సైలెన్సర్ తొలగించి శబ్దకాలుష్యానికి కారకులు కావొద్దు హైదరాబాద్ నగరవ్యాప్తంగా షీటీమ్స్ నిఘా ఉంటుంది శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా : ఆంగ్ల నూతన సంవత్సతర వేడుకలను రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పలుచోట్ల సెలబ్రేషన్ పార్టీలు ఏర్పాటు చేస్తుంటారు. ఈ క్రమంలో కొంతమంది ఆకతాయిలు ఫుల్?గా మద్యం సేవించి రోడ్లపైకి వచ్చి బైకులతో స్వైర విహారం చేస్తుంటారు. దీనివల్ల శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉంది. మరికొంతమంది డీజేలు పెట్టి భారీ శబ్దాలతో మిగతా వారికి ఇబ్బంది కలిగే విధంగా వ్యవహరిస్తుంటారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ప్రత్యేక చర్యలను చేపట్టారు. ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని పోలీసులు కోరుతున్నారు. నిబంధనలు అతిక్రమించితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అంధ మహిళా క్రికెటర్లకు గృహోపకరణాలు పంపించిన పవన్ కల్యాణ్

ఈ సందర్భంగా ఆ కుటుంబాల ఆర్థిక పరిస్థితులు ఆయన దృష్టికి వచ్చాయి. దీంతో ఆ ఇద్దరు మహిళా క్రికెటర్లకు తక్షణమే గృహోపకరణాలు పంపాలని పవన్ నిర్ణయించారు. ఇందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశారు. పార్టీ నాయకుల ద్వారా వీటిని అక్కడికి చేరవేయించారు. శ్రీ సత్యసాయి జిల్లా తంబలహట్టి తండాలో జట్టు కెప్టెన్ దీపిక కుటుంబానికి, అల్లూరి సీతారామరాజు జిల్లా వంట్లమామిడిలో కరుణ కుమారి కుటుంబానికి వంట సామాగ్రి, టీవీ, టేబుల్ ఫ్యాను, మిక్సర్ గ్రైండర్, కుర్చీలు, చాపలు, స్టీల్ ప్లేట్లు, ప్రెషర్ కుక్కర్లు, ఎల్ఈడీ బల్బులు, ఇస్త్రీ పెట్టె, పాత్రలు, దుప్పట్లు, దిండులు, కుటుంబం మొత్తానికి నూతన వస్త్రాలు పంపించారు. శనివారం సాయంత్రానికి వాళ్ల ఇళ్లకు ఇవి చేరుకున్నాయి. హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ టీసీ.వరుణ్, జనసేన నాయకుడు పొదిలి బాబూరావు తదితరులు తంబలహట్టి తండాకు వెళ్లి ఈ వస్తు సామాగ్రిని దీపిక కుటుంబానికి అందించారు. మరో వైపు ఏపీ జానపద కళలు, సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ వంపూరు గంగులయ్య, జనసేన నేత వన్నెంరెడ్డి సతీష్‌రెడ్డి తదితరులు కరుణకుమారి ఇంటికి వెళ్లి వస్తువులను అందజేశారు. ఇద్దరు తెలుగు క్రికెటర్లకు క్రీడా కారుల కోటా కింద కొత్త గృహాలు నిర్మించి ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. కొత్త ఇళ్లు నిర్మించిన తర్వాత వాటికి తగిన విధంగా ఇతర అవసరమైన గృహోపకరణాలు సమకూర్చాలని నిర్ణయించారు. అడిగిన వెంటనే రోడ్డు మంజూరు: అదే విధంగా శుక్రవారం పవన్ కల్యాణ్‌ని కలిసిన సందర్భంగా దీపిక తమ గ్రామానికి రోడ్డు లేదని మట్టిరోడ్డే దిక్కని, రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. సరైన రోడ్డు లేని కారణంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని తమ తాండా వాసులు పడుతున్న ఇబ్బందుల్ని దీపిక పవన్ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో పవన్ ఆదేశాలతో సత్యసాయి జిల్లా అధికారులు దీపిక స్వగ్రామమైన మడకశిర నియోజకవర్గంలోని అమరాపురం మండలం హేమవతి పంచాయతీ పరిధిలోని తంబాలహట్టి తండా రోడ్డును పరిశీలించారు. హేమావతి నుంచి తంబలహెట్టి వరకూ రోడ్డు నిర్మాణానికి రూ.3.2 కోట్లు, గున్నేహల్లి నుంచి తంబలహెట్టీ వరకూ 5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. తర్వాత కలెక్టర్ పరిపాలనాపరమైన ఆదేశాలు జారీ చేశారు.

# సిడ్నీ బీచ్‌లో ఉగ్రదాడి- కాల్పుల్లో 11 మంది మృతి- 29 మందికి గాయాలు

మొదటి పేజి తరువాయి

గాయపడినవారిలో పర్యాటకులతో పాటు స్థానికులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో చిన్నారి సహా ఓ పోలీసు అధికారి ఉన్నట్లు ఆస్ట్రేలియా మీడియా పేర్కొంది. గాయపడిన 29 మందిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో ఇద్దరు పోలీసు అధికారులు ఉన్నారని వారి పరిస్థితి విషమంగా ఉందని న్యూ సౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ తెలిపారు. నల్లటి దుస్తులు ధరించిన ఇద్దరు దుండగులు సర్ఫ్ క్లబ్ పక్కనే ఉన్న పాదచారుల వంతెనపైకి చేరుకొని కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాల్పులు జరుపుతున్న దుండగుడిని ఓ పర్యాటకుడు అడ్డగించి అతడి చేతులో ఉన్న తుపాకీ లాక్కొని కాల్చేందుకు ప్రయత్నించాడు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కాల్పుల సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. దుండగులను పట్టుకునేందుకు ప్రయత్నించగా వారు కాల్పులు జరిపారు. ఆత్మరక్షణలో భాగంగా పోలీసులు కాల్పులు జరపగా ఒక దుండగుడు హతమయ్యాడు. మరొకడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఇది ఉగ్రదాడి!

మృతిచెందిన దుండగుడికి చెందిన కారులో ను గుర్తించిన పోలీసులు వెంటనే బాంబ్ డిస్పోజల్ యూనిట్‌కు సమాచారమిచ్చారు. ఇది ఉగ్రదాడి అని న్యూ సౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ తెలిపారు. మృతిచెందిన దుండగడి కారులోను గుర్తించామని చెప్పారు. కౌంటర్ టెర్రరిజంకు చెందిన బృందం దర్యాప్తు చేపడుతుందని వెల్లడించారు. సిడ్నీలోని యూదులను లక్ష్యంగా చేసుకొని దుండగులు కాల్పులకు పాల్పడినట్లు అనుమానిస్తున్నామని న్యూ సౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ తెలిపారు. కాల్పులు జరిగిన సమయంలో బాండీ బీచ్‌లో దాదాపు వెయ్యి మంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు.



**భద్రతను మరింత కట్టుదిట్టం చేసిన ప్రభుత్వం**

బాండీ బీచ్‌లో జరిగిన కాల్పుల ఘటనపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆయన, హింస, ద్వేషానికి ఆస్ట్రేలియాలో చోటులేదని అన్నారు. పోలీసులు, అత్యవసర ప్రతిస్పందన దళాలు సహాయక చర్యలు చేపడతున్నాయని చెప్పారు. ప్రజలు పోలీసుల సూచనలను పాటించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరొందిన బాండి బీచ్‌లో ఈ తరహా ఘటన జరగడం తీవ్ర కలకలం రేపుతోంది. పర్యాటకులు భయాందోళనకు గురవుతుండగా, ఆస్ట్రేలియా ప్రభుత్వం భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది.

**తీవ్రంగా ఖండించిన మోదీ**

మరోవైపు ఆస్ట్రేలియాలోని బీచ్‌లో దుండగులు కాల్పులకు దిగి 11 మందిని పొట్టనపెట్టుకున్న ఘటనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. కాల్పుల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాని సంతాపం ప్రకటించారు. యూదుల పండగరోజు కాల్పులు జరగడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై భారత్ దశాబ్దాలుగా పోరాడుతోందని, ఉగ్ర దాడులు ఎక్కడ జరిగినా భారత్ ఖండిస్తుందని

# పంచాయతీ ఎన్నికల పోలింగ్ వేళ ఉద్రిక్తత...




నిజామాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 14:** పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డిచ్పల్లి మండలం ధర్మారం గ్రామంలో ఓ అభ్యర్థి పోలింగ్ కేంద్రంలోకి వచ్చి ప్రచారం చేస్తున్నాడని ఆరోపిస్తూ ప్రత్యర్థి వర్గం ఆందోళనకు దిగింది. పోలింగ్ కేంద్రం వద్ద బైఠాయించి నిరసన చేపట్టడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం జరిగిందని ఆరోపించిన వారిని పోలీసులు అడ్డుకుని, ఆందోళనకారులను పోలింగ్ కేంద్రం వెలుపలికి పంపించారు. అనంతరం పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు ఏర్పాట్లు చేశారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతల దృష్ట్యా అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.

## వికారాబాద్ జిల్లా ధారూర్‌లో భారీ అగ్నిప్రమాదం....

వికారాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 14:** వికారాబాద్ జిల్లా ధారూర్ మండల కేంద్రంలో ఆదివారం ఉదయం ఓ ఫర్టిలైజర్ షాప్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. అగ్నిప్రమాదం ధాటికి షాప్‌లో ఉన్న ఎరువులు, ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధమై భారీ ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం.ఘటన గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై నీటితో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నాలు%జ%చేపట్టారు. పోలీసులు కూడా అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టడంతో పాటు పరిసర ప్రాంతాలను ఖాళీ చేయించారు. ఈ ఘటన విషయాన్ని ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులకు పోలీసులు తెలియజేశారు. అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

# పెద్దపల్లి జిల్లాలో ఓసీపీ 4 పరిసరాల్లో పెద్దపులి సంచారం..






గోదావరిఖని.**ఆకాంక్ష డిసెంబర్ 14:** పెద్దపల్లి జిల్లా రామగుండం సింగరేణి సంస్థ మూసివేసిన మేడిపల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచారం కలకలం రేపింది. ప్రాజెక్టు సమీప ప్రాంతాల్లో తాజాగా పెద్దపులి అడుగులను గుర్తించినట్లు జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య తెలిపారు. ఈ ఆనవాళ్లు లభ్యమైన వెంటనే అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై, పరిసర గ్రామాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఓసీపీ 4కు ఆనుకుని ఉన్న లింగాపూర్ గ్రామం స్మశాన వాటిక సమీపంలో పులి సంచారం ఉండవచ్చని భావిస్తున్న అటవీ అధికారులు, గ్రామస్థులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒంటరిగా బయటికెళ్లకుండా, అడవికి ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో పశువులను మేతకు తీసుకెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. పులి కదలికలపై నిఘా పెంచిన అటవీ శాఖ, ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేపట్టింది. ప్రజలు భయాందోళనలకు గురికాకుండా, ఏవైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిత్యం సమీక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

## ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో విషాదం..

### సర్పంచ్ అభ్యర్థి దామల నాగరాజు మృతి...



ఖమ్మం.**ఆకాంక్ష డిసెంబర్ 14:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనాసాగర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన దామల నాగరాజు ఆదివారం తెల్లవారు జామున మృతి చెందారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన నాగరాజు తీవ్ర ఒత్తిడికి లోనై అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు.పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు తెలిపారు. గ్రామంలో పోలింగ్ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలోనే సర్పంచ్ అభ్యర్థి మృతి వార్త వెలుగులోకి రావడంతో అనాసాగర్ గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది.నాగరాజు మృతి పట్ల గ్రామస్థులు, బంధుమిత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఎన్నికల సందడి మధ్య చోటుచేసుకున్న ఈ విషాద ఘటన గ్రామాన్ని దిగులులో ముంచెత్తింది.

## మెదక్ జిల్లా శంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఘన విజయం...



మెదక్.**ఆకాంక్ష డిసెంబర్ 14:** మెదక్ జిల్లా శంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థి పుల్లా రావు ఘన విజయాన్ని సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి పుల్లా రావు మొత్తం 507 ఓట్లు సాధించగా, బీఆర్ఎస్ అభ్యర్థి రాధాకిషన్ రావు కేవలం 210 ఓట్లకే పరిమితమయ్యారు. దీంతో పుల్లా రావు సుమారు 300 ఓట్ల భారీ మెజారిటీతో ఏకపక్ష విజయాన్ని నమోదు చేశారు.భారీ ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థి డిపాజిట్ కూడా కోల్పోవడం గమనార్హం. కొర్విపల్లి గ్రామం మెదక్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత మీనంపల్లి రోహిత్ స్వగ్రామం కావడం ఈ ఎన్నికలకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. మొత్తం మెదక్ నియోజకవర్గం వ్యాప్తంగా, అలాగే జిల్లావ్యాప్తంగా మీనంపల్లి రోహిత్ నాయకత్వంలో కాంగ్రెస్ హవా కొనసాగుతున్నట్లు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రజలు ఏకగ్రీవంగా కాంగ్రెస్ అభ్యర్థులకే మద్దతు తెలుపుతూ విజయపథంలో నిలిపిస్తున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## కానిస్టేబుల్ ఉషా మానవత్వానికి మణిభూషణం...

### చంటి పిల్లతో ఓ తల్లి ఒక్కరే పోలింగ్ స్టేషన్ కు...ఎత్తుకొని లాలించిన కానిస్టేబుల్...



మహబూబాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 14:** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు చంటి పిల్లతో ఓ తల్లి ఒక్కరే పోలింగ్ కేంద్రానికి వచ్చింది. ఈ క్రమంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ఉషా ఆ తల్లికి సహాయంగా ముందుకొచ్చి చంటి పిల్లను ఎత్తుకుని లాలించారు. తల్లి నిర్భంధం లేకుండా ఓటు వేయేలా సహకరించిన కానిస్టేబుల్ ఉషా ప్రవర్తన అక్కడున్న వారిని ఆకట్టుకుంది. విధి నిర్వహణతో పాటు మానవీయతను చాటిన ఈ దృశ్యం నర్సింహులపేటలో ప్రశంసలు అందుకుంటోంది.

## బస్ స్టాండ్‌లో ఆర్టీసీ డ్రైవర్‌పై ఆటో డ్రైవర్ దాడి...






మహబూబాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 14:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్‌లో ఆదివారం ఉదయం చోటు చేసుకున్న దాడి ఘటన కలకలం రేపింది. రద్దీగా ఉండే బస్ స్టాండ్‌లో ఆర్టీసీ బస్ డ్రైవర్‌పై ఆటో డ్రైవర్ దాడికి పాల్పడటం ప్రయాణికుల్లో భయాందోళనలు కలిగించింది.వివరాల వెళ్తే.. ఆర్టీసీ బస్ డ్రైవర్ బి. సుధాకర్ ఇల్లెందు ట్రిప్ పూర్తి చేసుకుని మహబూబాబాద్ బస్ స్టాండ్‌లోని ఇల్లెందు పాయింట్ వద్ద బస్సును నిలిపారు. అనంతరం బస్సు నుంచి దిగివచ్చి వెనుక వైపు వెళ్తుండగా, అకస్మాత్తుగా బస్ స్టాండ్‌లోకి వచ్చిన %+ 26 ు% 3120 నంబర్ గల ఆటోను నడుపుతున్న ఎం.డి. షన్ను వెనుక నుంచి సుధాకర్‌ను డాష్ ఇవ్వడం జరిగింది.ఈ ఘటనపై ఆగ్రహించిన సుధాకర్ ఎందుకు డాష్ ఇచ్చావు అని ప్రశ్నించగా, ఆటో డ్రైవర్ తీవ్ర ఆగ్రహంతో ఆయనపై దాడికి దిగాడు. ఈ దాడిలో సుధాకర్ చెవికి గాయమై రక్తస్రావం జరిగినట్లు సమాచారం. బస్ స్టాండ్‌లో ఉన్న ప్రయాణికులు, స్థానికులు ఈ ఘటనను గమనించి వెంటనే 100 డయల్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని దాడికి పాల్పడ్డ ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గాయపడిన ఆర్టీసీ డ్రైవర్ బి. సుధాకర్‌ను చికిత్స నిమిత్తం సమీప హాస్పిటల్‌కు తరలించారు. అనంతరం ఈ ఘటనకు సంబంధించి ఎం. రాములు పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.బస్ స్టాండ్ వంటి అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఇలాంటి దాడులు జరగడం పట్ల ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా రవాణా సిబ్బంది భద్రతపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని వారు పోలీసు శాఖను కోరుతున్నారు.

# కొమ్ముగూడెంలో దారుణ హత్య...

### కోడలిని గొంతు నులిమి చంపిన అత్తింటికుటుంబ సభ్యులు...



మహబూబాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 14:** మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలోని మహబూబాబాద్ మండలం కొమ్ముగూడెం గ్రామంలో హృదయ విదారక సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులే ఓ మహిళను అత్యంత క్రూరంగా హత్య చేసిన ఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. గ్రామానికి చెందిన స్వప్న అనే వివాహితను అత్త, మామ, భర్త, మరిది కలిసి గొంతు నులిమి హత్య చేసినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడైంది.వివరాల్లోకి వెళ్తే, కొమ్ముగూడెం గ్రామానికి చెందిన స్వప్నకు కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. దంపతులకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ దారుణం చోటుచేసుకున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నలుగురు కలిసి స్వప్నను గొంతు పిసికి చంపిన అనంతరం నిందితులు పరారీలోకి వెళ్లినట్లు సమాచారం.దీంతో సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.స్వప్న మృతి వార్తతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లి మృతితో ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారడంతో వారి పరిస్థితిని చూసి స్థానికుల కంట కన్నీరు పెట్టించింది. మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. ఈ సంఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా, నిందితుల అరెస్టుతోనే నిజానిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## చెక్‌పోస్ట్ వద్ద తూతూ మంత్రంగానే విధి నిర్వహణలు....



ఓదెల.**ఆకాంక్ష డిసెంబర్ 14:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన గుంపుల చెక్‌పోస్ట్ వద్ద విధి నిర్వహణలు కేవలం పేరుకే పరిమితమయ్యాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మద్యం, నగదు తరలింపుపై కఠినంగా వ్యవహరించాల్సిన కొంత మంది పోలీసులు, రాజకీయ నేతల సహకారంతో మద్యం, డబ్బులతో పట్టుబడిన ఓ కారును చూసీ చూడనట్లుగా వదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు ఇది తీవ్రస్థాయిలో చర్చనీయాంశంగా మారుతుంది.ఎన్నికల సమయంలో అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన చెక్‌పోస్ట్ వ్యవస్థ, పూర్తిగా నిర్వీర్యంగా మారిందని స్థానిక కొంత మంది ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై సమాచారం సేకరించేందుకు అక్కడికి చేరుకున్న ఓ పత్రికా ప్రతినిధిని కూడా పోలీసులు చెక్‌పోస్ట్ పరిధిలోకి అనుమతించలేదని తెలిసింది. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాయుతంగా సమాచార సేకరణ జరగాల్సిన సమయంలో మీడియాను అడ్డుకోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనివల్ల అక్రమాలకు కొందరు నేతలు, అధికారులు అండగా నిలుస్తున్నారనే అనుమానాలు మరింత బలపడుతున్నాయని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత కలిగిన అధికారులు ఇలాంటి వ్యవహారాలపై స్పష్టత ఇవ్వాలని, చెక్‌పోస్ట్‌ల పనితీరుపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన వ్యవస్థే ప్రశ్నార్థకంగా మారిందని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి ఎమ్మెల్యే విజయరమణ రావు విస్తృత ప్రచారం...

పెద్దపల్లిబ్యూరో.**ఆకాంక్ష డిసెంబర్ 14:** పెద్దపల్లి మండలంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల



నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దబొంకూరు, రాఘవాపూర్, రంగాపూర్, మారేడుగొండ, గుర్రాంపల్లి, రాగినేడు, కంగార్తి, ఫలితం, కాసుపల్లి, తరుకల మద్దకుంత గ్రామాల్లో ఆయన పర్యటించి ఇంటింటా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో నిజాయితీ గల నాయకత్వం అవసరమని పేర్కొంటూ, కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు తోడ్పాటు అందించారు. గ్రామస్తులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థులకు తమ మద్దతు ప్రకటించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ కనిపించింది

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలపై నిషేధం..

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే...



రాజన్న సిరిసిల్ల.**ఆకాంక్ష డిసెంబర్ 14:** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలులో కొనసాగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం గెలుపు సంబరాల పేరుతో విజయోత్సవ ర్యాలీలు, బహిరంగ సభలు, బైక్ ర్యాలీలు, డీజే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని ఆయన తెలిపారు.ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నంతకాలం ప్రతి ఒక్కరూ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా, శాంతి యుతంగా సాగాలంటే ఎన్నికల నియమాలను గౌరవించడం అవసరమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలను సహించబోమని, పోలీసు శాఖ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## పోలింగ్ సరళి ఓట్ల లెక్కింపును పరిశీలించిన డీసీపీ...



గోదావరిఖని.**ఆకాంక్ష డిసెంబర్ 14:** పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ నుంచి పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపును పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ సీసీ కెమెరాలను స్థానిక ఠాణాకు అనుసంధానం చేశారు. ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తున్న డీసీపీ రాంరెడ్డి ఠాణా నుంచే పోలింగ్ కేంద్రాల పరిస్థితిని సమీక్షించారు. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు. మండలంలోని సమస్యాత్మక కేంద్రాల్లో ముందస్తుగా భద్రతా బలగాలను మోహరించారు. గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలను తీయవద్దని పేర్కొన్నారు.

## పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల్లో పోలింగ్ కేంద్రాల్లో పోలీసుల మానవీయ సేవలు ప్రశంసనీయం.





గోదావరిఖని.**ఆకాంక్ష డిసెంబర్ 14:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలీసులు ప్రజలతో మమేకమై మానవీయ సేవలు అందించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులు, మహిళలు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు అవసరమైన సహాయం అందిస్తూ వారు సురక్షితంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు పూర్తి సహకారం అందించారు.పోలింగ్ కేంద్రాల్లో భద్రతను కట్టుదిట్టంగా నిర్వహించడమే కాకుండా ఓటర్లకు మార్గనిర్దేశం, భరోసా కల్పిస్తూ సహాయహస్తం అందించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ కొనసాగేందుకు పోలీస్ శాఖ పటిష్ట ఏర్పాట్లు చేసింది. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో పోలీసులు నిరంతరం విధులు నిర్వర్తిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు.

## ప్రశాంత వాతావరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు...

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం సీపీ...



గోదావరిఖని **ఆకాంక్ష డిసెంబర్ 14:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలు ప్రశాంతమైన, శాంతియుత వాతావరణంలో కొనసాగుతున్నాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మంచిర్యాల జోన్‌లోని బెల్లంపల్లి సబ్ డివిజన్, వేమనపల్లి మండలంలో నిర్వహిస్తున్న ఎన్నికలకు సంబంధించి సీపీ శనివారం వివిధ గ్రామ పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా తాళ్ళగురిజాల, నెన్నెల తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సీపీ, ఎన్నికల నిర్వహణ తీరుపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పూర్తి అప్రమత్తతతో ఉండాలని సూచించారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్న సీపీ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు. ప్రజలు ఎన్నికల ప్రక్రియలో శాంతియుతంగా సహకరించాలని, గెలుపు ఓటముల విషయంలో ఎవరూ ఉద్రిక్తతలకు లోనుకాకుండా సంయమనం పాటించాలని సూచించారు. ఎన్నికల ఫలితాల వెల్లడి పూర్తయ్యే వరకు భద్రతా చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.సీపీ వెంట మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, నెన్నెల ఎస్ఐ ప్రసాద్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా ధర్మారంలో మానవీయ దృశ్యం..

### వృద్ధ ఓటరుతో ఆప్యాయంగా మాట్లాడిన ఏసీపీ కృష్ణ...



ధర్మారం.**ఆకాంక్ష డిసెంబర్ 14:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలా వనపర్తి పోలింగ్ కేంద్రం వద్ద శనివారం హృదయాన్ని తాకే మానవీయ దృశ్యం కనిపించింది. ఓటు హక్కును వినియోగించు కోవడానికి పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓ వృద్ధురాలిని పెద్దపల్లి ఏసీపీ కృష్ణ ఆప్యాయంగా పలకరించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుంటూ, ఓటు వేసారా, పోలింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు పోలీసుల సహాయం అందిందా అని మానవత్వంతో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏసీపీ కృష్ణ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, వృద్ధులు, వికలాంగులు సహా ప్రతి ఒక్కరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేయాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తి భద్రతతో పాటు అవసరమైన సహాయం అందిస్తున్నామని చెప్పారు. పోలీసులు ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటారని, ప్రతి పౌరుడు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు.వృద్ధ ఓటరుతో ఏసీపీ కృష్ణ చూపిన ఆప్యాయత, మానవత్వం అక్కడ ఉన్న వారిని ఆకట్టుకుంది. ఈ ఘటనతో పోలింగ్ కేంద్రం వద్ద సానుకూల వాతావరణం నెలకొనగా, ప్రజల్లో పోలీసులపై విశ్వాసం మరింత పెరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## మంత్రి సీతక్కను నిలదీసిన ప్రజలు.హామీల అమలుపై ఆగ్రహం



ములుగు.**ఆకాంక్ష డిసెంబర్ 14** : ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు చేదు అనుభవం ఎదురైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో సభను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతున్న సమయంలో ప్రజలు ఒక్కసారిగా నిలదీస్తూ హామీల అమలుపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని, ప్రభుత్వ పథకాలు తమకు అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రచారానికి వెళ్లాలంటేనే కాంగ్రెస్ నేతలు వణుకుతున్నారని గ్రామస్తులు వ్యాఖ్యానించారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గెలిచిన తరువాత ప్రజలను మోసం చేసిందని పలువురు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నవారికే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని,సామాన్యులకు మాత్రం న్యాయం జరగడం లేదని మండిపడ్డారు.మంత్రి ప్రసంగం మధ్యలోనే ప్రజలు ప్రశ్నలు సంధించడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ ఘటనతో కన్నాయిగూడెం మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

## చీపురుదుబ్బ తండాలో డ్రా తీయగా కాంగ్రెస్ అభ్యర్థి సునీతకు సర్పంచ్ పదవి...



మెదక్, **ఆకాంక్ష డిసెంబర్ 14** : సర్పంచ్‌గా ఎన్నికై తమ తండాకు సేవ చేయాలనే లక్ష్యంతో ఇద్దరు అభ్యర్థులు బరిలోకి దిగగా, కౌంటింగ్‌లో హోరాహోరీగా పోటీ కొనసాగింది. చివరకు ఇద్దరికీ సమానంగా ఓట్లు రావడంతో ఉత్కంఠ నెలకొంది. డ్రా విధానాన్ని అనుసరించగా, అదృష్టం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మహిళా అభ్యర్థి కేతవత్ సునీతను వరించింది.మెదక్ మండలం చీపురుదుబ్బ తండా గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 377 ఓట్లు ఉండగా, పోలైన ఓట్లలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన కేతవత్ సునీతకు 182 ఓట్లు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బిమిలికి కూడా 182 ఓట్లు వచ్చాయి. దీంతో ఇద్దరి మధ్య పూర్తిస్థాయి సమానత్వం నమోదైంది. ఈ క్రమంలో రెండు ఓట్లు చెల్లని ఓట్లుగా తేలగా, ఒక్క ఓటు నోటాకు పడింది.ఫలితాల్లో స్పష్టత రాకపోవడంతో ఎన్నికల నిబంధనల మేరకు రిటర్నింగ్ అధికారి వెంకటయ్య డ్రా విధానాన్ని నిర్వహించారు. డ్రా ఫలితంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన కేతవత్ సునీత విజయం సాధించి సర్పంచ్ పదవిని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె అనుచరులు, కాంగ్రెస్ శ్రేణులు తండాలో సంబరాలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని నూతన సర్పంచ్ కేతవత్ సునీత పేర్కొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు మోసపోయి గోసపడవద్దు...

### బీఆర్ఎస్‌కు మద్దతు పలికిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి...



వీణవంక,**ఆకాంక్ష డిసెంబర్ 14** : బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రజలను కోరారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని ఘన్ముక్ల, ఎల్బాక, రెడ్డిపల్లి, బేతిగల్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థులు గాజుల శకర్, మడికొండ రమ భూమయ్య, అడిగొప్పుల నిర్మల సత్యనారాయణ, గొర్రె హరిచందన తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలను ఆశీర్వదించాలని కోరారు.ఎన్నికల ప్రచార సభల్లో మాట్లాడిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధిని చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ నిరంతరం కృషి చేసిందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌కే ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వనమాల సాధవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచులు జున్నూతుల సునీత మల్లారెడ్డి, కాంతారెడ్డి, పోతుల నర్సయ్య, మాజీ ఎంపీటీసీలు నాగిడి సంజీవరెడ్డి, లక్ష్మీ భూమయ్య, సింగిల్‌విండో డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఊట్ల దేవయ్యతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఇదే సందర్భంగా వీణవంక మండలంలోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన గాజుల రాజు, ఎల్బాక గ్రామానికి చెందిన ఊట్ల రాజయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌తోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకే ఇతర పార్టీల నుంచి ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు

## బీఆర్ఎస్ మద్దతు అభ్యర్థులు గెలిస్తే మెడపట్టి గెంటిస్తాను...

మహబూబ్‌నగర్.**ఆకాంక్ష డిసెంబర్ 14** : మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండల పరిధిలో మూడో విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం కొనసాగుతున్న నేపథ్యంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి స్థానిక సభలో హాజరయ్యారు. అనంతరం చేసిన వ్యాఖ్యలు స్థానిక రాజకీయ వాతావరణంలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ప్రచార సభలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ...నేను చెప్పిన అభ్యర్థులను కాకుండా, బీఆర్ఎస్ మద్దతు అభ్యర్థులు గెలిస్తే వారిని నా క్యాంప్ ఆఫీసులోకి రాకుండా మెడపట్టి గెంటిస్తాను. బీఆర్ఎస్ తరఫున ఒక్కవార్డు మెంబర్ గెలిచిన కూడా ఊరుకునేది లేదని అభివృద్ధి పనులు జరగాలంటే నన్ను కలవాల్సి ఉంటుంది. లేదంటే వారిని నా కార్యాలయం నుంచి బయటకు మెడపట్టి గెంటిస్తానని కఠిన హెచ్చరికలు చేశారు.మేఘా రెడ్డి హెచ్చరికలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులు చేయని వారిని గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.ఈ వ్యాఖ్యలతో సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చలు జరుగుతున్నాయి. రాజకీయ విశ్లేషకులు, స్థానికులు దీనిని హాట్ టాపిక్‌గా చూస్తున్నారు.

## గాంధీ హాస్పిటల్ సికింద్రాబాద్ వద్ద పేదలకు అన్నదానం...




హైదరాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 14** : హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్, పిల్లర్ మాత ఫౌండేషన్, పోస్టినా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యం లో సెమీ క్రిస్మస్ సందర్భంగా గాంధీ హాస్పిటల్ సికింద్రాబాద్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్, ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి, పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో పి. జగదీష్ కుమార్ సిహెచ్ . కళ. జోశ్విన్, లతా బాయ్, కవిత, ఆనంద మురళి, లావణ్య, రాణి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. స్పాన్సర్ కళ , వినయ్ మని సూర్య పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కాకుమాను లూర్దు జ్యోతి తెలిపారు.

## గోదావరిఖని అశోక్‌నగర్‌లో మళ్లీ గుడుంబా రాజ్యం పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు...

### తెల్లవారుజామున రోడ్లపైకి వచ్చి నానా హంగామా సృష్టిస్తున్న మందుబాబులు...



గోదావరిఖని **ఆకాంక్ష డిసెంబర్ 14** : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని అశోక్‌నగర్ కేంద్రంగా గుడుంబా అమ్మకాలు మళ్లీ యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. చాపకింద నీరులా సాగుతున్న ఈ అక్రమ వ్యాపారం ఇటీవల మరింత ఊపందుకున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారు జామునే గుడుంబా మత్తులో ఉన్న మందుబాబులు రోడ్లపైకి వచ్చి హంగామా సృష్టిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అశోక్‌నగర్ పరిసర కాలనీల్లో గుడుంబా అమ్మకాలు బహిరంగంగానే జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడ గుడుంబా తయారవుతోంది, ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది అనే విషయాలపై స్పష్టత లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ అక్రమ తయారీ పాత వ్యాపారుల పనేనా, లేక కొత్త వ్యక్తులు రంగప్రవేశం చేశారా అన్న సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయి. కొంత మంది సంబంధిత శాఖ సిబ్బంది మామూళ్ల మత్తులో మౌనం వహిస్తున్నారన్న ఆరోపణలు పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. గుడుంబా మత్తులో ఉన్నవారు రాత్రి వేళల్లోనే కాదు, తెల్లవారుజామున కూడా రోడ్లపైకి వచ్చి గొడవలు సృష్టించడం, అసభ్య ప్రవర్తనకు పాల్పడటం వల్ల మహిళలు, వృద్ధులు, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు.గతంలో దాడులు, పట్టివేతలు జరిగినప్పటికీ ఇప్పుడు మళ్లీ అదే స్థాయిలో గుడుంబా వ్యాపారం కొనసాగుతుండటంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మద్యంతో ప్రాణహాని, కుటుంబాల విచ్ఛిన్నం, శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని, తక్షణమే గట్టి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గుడుంబా తయారీ కేంద్రాలను గుర్తించి, సరఫరా మార్గాలను ఛేదించి, బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న అసలు సంబంధిత శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఆయా శాఖ అధికారులు ఉన్నారా లేరా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దీనిపై సంబంధిత శాఖ అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి....

### ఇండ్ల స్థలాలపై కొత్త విధానం తేవాలి...

### టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా 3వ మహాసభ ఏకగ్రీవ తీర్మానం...

హైదరాబాద్.**ఆకాంక్ష డిసెంబర్ 14** : జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఆడహాక్ కమిటీ కన్వీనర్ పిల్లి రామచందర్, ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం మల్కాజ్గిరి నేరేడుమెట్ లోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘనంగా జరిగింది. టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుమ్మడి హరిప్రసాద్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ, జర్నలిస్టులు అందరిదని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయం లో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానం తేవాలని కోరారు. జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. కేంద్రం వెంటనే 29 చట్టాల స్థానే కోడ్లను తేవడాన్నీ ఖండించారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాసిన బాధ్యత ఉందని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి సలీమ మాట్లాడారు. గత కార్యక్రమాల నివేదికను గుమ్మడి హరిప్రసాద్ ప్రవేశపెట్టారు. జిల్లా కో కన్వీనర్ పి మల్లేష్ జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని, అక్రిడిటేషన్ కార్డులు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. బానోతు రవి, పి మోహన్ రెడ్డి, కొండ స్వామి , జి రోజా రాణి తదితరులు చర్చలలో పాల్గొన్నారు.




**టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యవర్గం....**

టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా పి మల్లేశ్, ఉపాధ్యక్షులుగా జి రోజా రాణి, ఎం రామ్ బాబు, నరేంద్ర, కార్యదర్శిగా బానోతు రవి, సహాయ కార్యదర్శులుగా ఐ సత్యనారాయణ, సింగం రాజు, జె సుధాకర్, కోశాధికారిగా మధు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా దుర్గాప్రసాద్, గుంటి సహదేవ్, పాండు, హుస్సేన్, రజనీకాంత్, మహేందర్, పి నరసింహమ్మ, ది అరుణ్ కుమార్, ఏ విష్ణు, సిహెచ్ నరసింహ, బాలకృష్ణ, శ్రీనివాస్, ఎం శ్రీనివాస్ రెడ్డి, పి కిరణ్, బి చైతన్య రెడ్డి ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా వినోద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గుమ్మడి హరిప్రసాద్, బాలు, ఎస్ రాజేంద్ర ఎన్నికయ్యారు.

## మీ పంచాయతీలో మమ్మల్ని ఎందుకు ఇరికిస్తున్నావు...

### హరీష్ రాజకీయం వేరు.. జగ్గారెడ్డి రాజకీయం వేరు...

### కవిత ఇచ్చిన స్టేట్మెంట్ తప్పు..

### కవిత సోషల్ మీడియా టీం.. మళ్ళీ రిపీట్ చేయకండి...

### టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గ రెడ్డి హెచ్చరిక...




హైదరాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 14** : తన రాజకీయ జీవితం,పార్టీ మార్పు అంశాల్లో తనను కావాలనే ఇరికించే ప్రయత్నాలు జరుగుతున్నాయని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తన పార్టీ మార్పుకు హరీష్‌రావుతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. హరీష్‌రావుపై కోపంతో గానీ, ఆయనకు వ్యతిరేకంగా గానీ తాను పార్టీ మారలేదని తేల్చిచెప్పారు. హరీష్‌రావు రాజకీయాలు వేరు, జగ్గారెడ్డి రాజకీయాలు వేరని పేర్కొన్నారు. కవిత ఇచ్చిన స్టేట్మెంట్ పూర్తిగా తప్పుదోవ పట్టించేదిగా ఉందని విమర్శించారు. కవిత సోషల్ మీడియా టీం మరోసారి ఇలాంటి వ్యాఖ్యలను రిపీట్ చేయొద్దని హెచ్చరించారు. కవిత కేసీఆర్ కూతురు కావడంతో నాయకురాలిగా ఎదిగిందని, తాను మాత్రం స్వయంగా రాజకీయంగా ఎదిగిన వ్యక్తినని అన్నారు. “మీ పంచాయతీలో మమ్మల్ని ఎందుకు ఇరికిస్తున్నావు అంటూ ఘాటుగా ప్రశ్నించారు.తాను కాంగ్రెస్‌లో చేరడానికి ప్రధాన కారణం వైఎస్ రాజశేఖర్‌రెడ్డేనని జగ్గారెడ్డి వివరించారు. తన రాజకీయ శైలిని ఇష్టపడ్డ వైఎస్ఆర్, తన మిత్రుడు కుసుమకుమార్ ద్వారా తనకు కబురు పంపించారని గుర్తు చేశారు. అప్పట్లో మున్సిపల్ ఎన్నికల్లో తనను తట్టుకోలేమని జిల్లా నాయకులు వైఎస్ఆర్‌కు చెప్పారని, మున్సిపాలిటీలను గెలిపించేందుకు సంగారెడ్డికి ఎస్పీగా వ్యాస్‌ను నియమించి, తనను హౌస్ అరెస్ట్ చేశారని తెలిపారు. ఆ ఘటనతో ప్రజలు ఆగ్రహంతో బూత్‌లపై పడగా, తాను గెలిచానని చెప్పారు. ఆ తరువాత వైఎస్ఆర్ తనను దగ్గరకు తీసుకెళ్లారని వివరించారు. ఇష్టపూర్వకంగా కాంగ్రెస్‌లో చేరాలని, ఐఐటీతో పాటు ఫోర్‌లైన్ హైవే ఇస్తానని వైఎస్ఆర్ చెప్పారని తెలిపారు. ఐఐటీ అంటే అప్పట్లో తనకు తెలియదని, అయినా ఐఐటీ కోసం అడిగినంత పరిహారం రైతులకు చెల్లించి 600 ఎకరాల భూమిని సేకరించామని వివరించారు. భూమి వద్దు, ఐఐటీ కావాలని తాను వైఎస్ఆర్‌కు చెప్పడంతో కందిలో ఐఐటీ ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు.హరీష్‌రావుపై కోపంతో టీఆర్ఎస్‌ను వదిలిపెట్టలేదని మరోసారి స్పష్టం చేశారు. కవితకు అప్పట్లో రాజకీయాలపై అవగాహన కూడా లేదని వ్యాఖ్యానించారు. కేసీఆర్, చంద్రబాబు కూడా ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి బయటకు వెళ్లిన వారేనని, కాంగ్రెస్ అనేది సముద్రంలాంటిదని, అందులో కలిసిన నదుల్లాంటి వారని అన్నారు.ఉమ్మడి జిల్లాలో హరీష్‌రావు జగ్గారెడ్డి మధ్య రాజకీయ వార్ కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. తాను రాహుల్‌గాంధీ సభ నిర్వహిస్తే, కేసీఆర్ హరీష్‌రావును పిలిచి తిట్టారని, దానికి ప్రతీకారంగా వచ్చే ఎన్నికల్లో తనను ఓడించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. తాను డైరెక్ట్‌గా రాజకీయాలు చేస్తానని, హరీష్‌రావు మాత్రం వెనక నుంచి పొడుస్తాడని విమర్శించారు.సీఎం అవుతానని ఎవరైనా చెబితే సిగ్గుగా ఉంటుందని, అలాంటి మాటలు వినగానే చిరాకు వస్తుందని అన్నారు. కొంత కాలంగా తాను డిస్టర్బ్ అయినట్టు అంగీకరించారు. అందుకే ఎవరి ఫోటోలు వద్దని, రాహుల్‌గాంధీ ఫోటో ఒక్కటే పెట్టాలని చెప్పినట్టు తెలిపారు. అన్ని విషయాలు ఇప్పుడే చెప్పబోనని, సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తానని అన్నారు. మే నెలలో ఎవరి వల్ల తాను డిస్టర్బ్ అయ్యానో చెబుతానని చెప్పారు. రాజకీయంగా టెంప్ట్ కావద్దని, కోపంలో ఆలోచనలు చచ్చిపోతాయని హెచ్చరించారు. ఆలోచించి నిర్ణయం తీసుకున్నాక వార్ ప్రకటిస్తే కొనసాగిస్తానని, తాను నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గనని, ముందుకే వెళ్తానని స్పష్టం చేశారు. ప్రచార కమిటీ చైర్మన్ పదవిపై కూడా తనకు ఆసక్తి లేదని తెలిపారు. తాను, హరీష్ ఇద్దరం పని పురుగులమని, అందుకే ఉమ్మడి జిల్లాలో రాజకీయాల్లో తమ ఉనికి కనిపిస్తుందని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

## కుభీర్‌లో విద్యుత్ షాక్ తో యువకుడు మృతి...

కుభీర్.**ఆకాంక్ష డిసెంబర్ 14** : కుభీర్ మండల కేంద్రానికి చెందిన రాంబోల్ నవీన్ (24) ఈ రోజు ఘోర విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన కుభీర్ జిల్లా సిర్పెల్లి తండాలో చోటుచేసుకుంది.వివరాల ప్రకారం రాంబోల్ నవీన్ మరియు రాంబోల్ శ్యామ్ అనే ఇద్దరు వ్యక్తులు స్థానికంగా జరుగుతున్న వేదికకు టెంట్ (షామియానా) ఏర్పాటు చేయడానికి ప్రయత్నించారు. టెంట్ ఇనుప పోల్‌ను బిగించే సమయంలో, పైన ఉన్న 11 కెవి విద్యుత్ తీగలు తగిలి ప్రమాదం సంభవించింది. ఈ సంఘటనలో నవీన్ తీవ్ర గాయాలపాలయ్యాడు. అతడిని రక్షించేందుకు వెళ్లిన శ్యామ్ కూడా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. రెండు గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించగా, మార్గమధ్యలో నవీన్ మృతి చెందాడు. సంఘటనపై బాధితుడి తండ్రి రాంబోల్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది. కుభీర్ ఎస్సై ఏ.కృష్ణారెడ్డి ప్రకారం, దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. స్థానికులు సంఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక విద్యుత్ శాఖ కూడా ఘటనపై విచారణ చేపట్టనుంది.

## మంచిర్యాల జిల్లాలో గుర్తు తెలియని వ్యక్తి మృతి...



మంచిర్యాల, **ఆకాంక్ష డిసెంబర్ 14** : మంచిర్యాల పట్టణంలోని బస్టాండ్ ముందు ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కలకలం రేపింది.సుమారు 40 నుంచి 42 సంవత్సరాల వయసు ఉంటుందని అంచనా వేస్తున్న ఆ వ్యక్తి బస్టాండ్ ఎదుట పడి మృతి చెంది ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు ఎరుపు రంగు జర్కిన్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. మృతి కారణాలపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఇప్పటి వరకు అతని గుర్తింపు తెలియరాలేదని వెల్లడించారు.ఈ ఘటనకు సంబంధించి ఎవరైనా తమ కుటుంబ సభ్యులు లేదా బంధువులు తప్పిపోయినట్లయితే మంచిర్యాల పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు

## విగ్రహాలపై ఆగ్రహాలు.. ఏల విగ్రహం చుట్టూ చెలరేగిన తెలంగాణ భావజాల చర్చ




ప్రపంచంలో విప్లవాలు విజయవంతం అయిన తర్వాత, వలస పాలన ముగిసిన అనేక ఆఫ్రికా, ఆసియా దేశాల్లో బ్రిటిష్, ఫ్రెంచ్ వలసాధిపతుల విగ్రహాలు తొలగించబడ్డాయి. ఇవన్నీ ఒక విప్లవం విజయంతో పాత వ్యవస్థకు ముగింపు పలికిన ప్రతీకలుగా చరిత్రలో నిలిచాయి. ఉదాహరణకు ఒక విప్లవం విజయవంతమైన పుడు పాత పాలనకు, దమనానికి లేదా నియంతృత్వానికి ప్రతీకలుగా ఉన్న విగ్రహాలు, స్తూపాలను తరచూ తొలగిస్తూ వచ్చారు..ఫ్రెంచ్ విప్లవ సమయంలో రాజ్యాధికారానికి చిహ్నాలైన రాజు లూయి%-%16 విగ్రహాలు, రాజభవనాల అలంకారాలు ధ్వంసం చేయబడ్డాయి. రష్యా విప్లవం తరువాత జార్ పాలనకు సంబంధించిన విగ్రహాలు, చిహ్నాలు తొలగించ బడినాయి. అలాగే ప్రపంచంలో జరిగిన వివిధ విప్లవాలను స్మరించుకుంటూ అనేక దేశాల్లో స్తూపాలు, విగ్రహాలు నిర్మించబడ్డాయి. ఫ్రెంచ్ విప్లవానికి గుర్తుగా పారిస్‌లోని బాస్టీల్ ప్రాంగణం, స్వేచ్ఛకు ప్రతీక అయిన 'మారియాన్' విగ్రహం నిలిచాయి. రష్యా విప్లవాన్ని గుర్తు చేస్తూ లెనిన్ విగ్రహాలు, వింటర్ ప్యాలెస్ ప్రాధాన్యం సంతరించు కున్నాయి. అమెరికా స్వాతంత్ర్య విప్లవ ఆత్మను ప్రతి బింబిస్తూ స్వేచ్ఛా విగ్రహం (స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ) నిలుస్తుంది. చైనా విప్లవానికి బీజింగ్‌లోని 'మాన్యుమెంట్ టు ద పీపుల్స్ హీరోస్', మావో జెడాంగ్ విగ్రహాలు గుర్తులు కాగా, క్యూబా విప్లవానికి చెగువేరా విగ్రహం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ప్రజలు స్మరించుకోవడానికే విగ్రహాలు..భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని స్మరించుకుంటూ జలియన్‌వాలాబాగ్ స్మారక స్తూపం, మహాత్మా గాంధీ విగ్రహాలు నిలిచాయి. ఈ స్మారకాలు ఆయా విప్లవాల త్యాగాలు, ఆశయాలు, ప్రజల పోరాటాన్ని తరతరాలకు గుర్తు చేస్తూ నిలుస్తున్నాయి. హుస్నాబాద్‌లో ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద అమరవీరుల స్మారక స్తూపం నెలకొని ఉండేది. ఒక సందర్భంలో పోలీసులు దానిని నేలమట్టం చేశారు. స్థానికులకు ఆ స్తూపం అంటే ఒక ప్రత్యేక అభిమానం ఏర్పడి ఉండింది. ఇప్పటికీ ప్రజలు స్మరించుకుంటూ ఉంటారు. ఆ గాయకుడికి విగ్రహం అవసరమా? పురాతన కాలంలో ఫోటోలు, వీడియోలు లేనందున గొప్ప వ్యక్తుల జ్ఞాపకార్థంగా విగ్రహాలు, స్తూపాలు నిర్మించటం సహజం. ప్రజా పోరాటాలు గెలుపొందినప్పుడు కూడా విజయ చిహ్నాలుగా అవి నిలిచేవి. కానీ ఈరోజు ఏఐ, లేజర్ ప్రొజెక్షన్ వంటి ఆధునిక టెక్నాలజీ ఉన్న కాలంలో కూడా ఇంకా విగ్రహాలపై వివాదాలు కొనసాగడం ఆశ్చర్యకరం. అయినప్పటికీ సంప్రదాయ దృష్టితో చూస్తే, స్వాతంత్ర్యం తరువాత స్వాతంత్ర్య పోరాటవీరులకే విగ్రహాలు పెట్టాం. దేశానికి వ్యతిరేకంగా నిలిచినవారికి ఎప్పుడూ పెట్టలేదు. ఇదే ధోరణి తెలంగాణ ఉద్యమానికి వర్తించాలి. ఠాగూర్, పైడి జైరాజ్ వంటి మహానుభావులకే అక్కడ విగ్రహాలు లేవు. అలాంటి ప్రదేశంలో తెలంగాణ విలువలను అర్థం చేసుకోని గాయకుడి విగ్రహం పెట్టడం అనర్థకమని పౌరసమాజం హెచ్చరిస్తోంది. ఇది కేవలం ఒక విగ్రహ వివాదం కాదు..

# మీరు తెలివైన వారేనా..?

# ఎలాంటి పెట్టుబడి లేకుండా సంపాదించే సూపర్ బిజినెస్!



మీకు ఒక విషయం గురించి లోతైన అవగాహన ఉంటే మీరు ఒక విషయం బోధించడానికి, దానిని ఆస్వాదించడానికి ఇష్టపడితే మీరు ఆన్‌లైన్ పాఠాలు చెప్పవచ్చు. జూమ్ లేదా గూగుల్ మీట్‌లో తరగతిని ప్రారంభించడం చాలా సులభం.. డిజిటల్ యుగంలో వ్యాపారాన్ని ప్రారంభించడానికి ఎక్కువ ఖర్చు చేయవలసిన అవసరం లేదు. కొన్ని ఆన్‌లైన్ పనులను జీరో ఇన్వెస్ట్‌మెంట్, మీ వద్ద ఉన్న వనరులతో చేయవచ్చు. అయితే దీని కోసం మీ నైపుణ్యాలు, సమయం, క ృషి, స్థిరత్వం చాలా అవసరం. జీరో ఇన్వెస్ట్‌మెంట్ ఐడియాస్ ద్వారా మీరు మీ స్వంత వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. దీని కోసం కొన్ని ఆన్‌లైన్ విషయాలు అవసరం.

**బ్లాగింగ్:** బ్లాగింగ్ అనేది అత్యంత సులభమైన, చౌకైన వ్యాపారం. మీరు %ఔశీతీసూతీవం౦% లేదా %దీశ్రీశీస్త్రస్త్రవతీ% వంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉచితంగా బ్లాగును ప్రారంభించవచ్చు. మంచి అంశాన్ని ఎంచుకుని దానిపై నిజంగా తెలివైన కథనాలను రాయండి. వార్తలను స ృష్టించండి. మీరు టెక్నాలజీ, ఆహారం, పర్యాటకం, ఆర్థిక శాస్త్రం వంటి అంశాలపై పని చేసి డబ్బు సంపాదించవచ్చు.

**ఆన్‌లైన్ ట్యూటరింగ్:** మీకు ఒక విషయం గురించి లోతైన అవగాహన ఉంటే మీరు ఒక విషయం బోధించడానికి, దానిని ఆస్వాదించడానికి ఇష్టపడితే మీరు ఆన్‌లైన్ పాఠాలు చెప్పవచ్చు. జూమ్ లేదా గూగుల్ మీట్‌లో తరగతిని ప్రారంభించడం చాలా సులభం. మీరు గణితం, సైన్స్ లేదా భాషలో మంచివారైతే ఈ వ్యాపారం మీకు ఆదాయ వనరుగా ఉంటుంది. ఇందులో ఎలాంటి ఇన్వెస్ట్‌మెంట్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఈ రోజుల్లో చాలా మంది వద్ద ల్యాప్‌టాప్, కంప్యూటర్లు ఉంటున్నాయి. వీటి ద్వారా మీరు సులభంగా డబ్బును సంపాదించుకోవచ్చు.

**కంటెంట్ స ృష్టి:** మార్కెట్ విపరీతంగా పెరిగింది. 1000 మంది సబ్‌స్క్రైబర్లు, 4000 వాచ్ అవర్స్ పూర్తి చేసిన తర్వాత ప్రకటనల ప్రవాహం ప్రారంభమవుతుంది. దాని ద్వారా ఆదాయం ప్రారంభమవుతుంది. దీనితో పాటు, స్పాన్సర్‌షిప్‌లు, బ్రాండ్ ప్రమోషన్ నుండి బలమైన ఆదాయం ఉంది.

**సోషల్ మీడియా కన్సల్టింగ్:** చాలా మంది నిపుణులకు సమయం ఉండదు. అప్పుడు వారికి వారిలలో కంటెంట్‌ను ఉంచడానికి ఒక ప్రత్యేక వ్యక్తి అవసరం. ఈ ప్లాట్‌ఫారమ్‌ల అల్గోరిథంలు, కంటెంట్ వ్యూహాలను అర్థం చేసుకుని, వారికి ప్రయోజనం చేకూర్చే వ్యక్తి. వారు అవసరం. ఈ వ్యక్తులు మంచి డబ్బు సంపాదిస్తారు.

## ఈ టాటా కారు కొత్త రికార్డు..

## 29 కి.మీ మైలేజీ.. బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు!




ఈ రికార్డు వెనుక టాటా కొత్త 1.5-లీటర్ హైపెరియన్ పెట్రోల్ ఇంజిన్ ఉంది. ఇది అదుతేమైన మైలేజ్, మ ృదువైన పరుగు, శక్తి, డ్రైవింగ్ సౌలభ్యం కోసం రూపొందించినట్లు కంపెనీ పేర్కొంది. ఈ ఇంజిన్ పెరిగిన టార్క్‌ను అందించే, ఇంజిన్ లోపల.. టాటా మోటార్స్ కొత్త సియెర్రా %ూఖఌ% ఒకదాని తర్వాత ఒకటి సంచలనాలు స ృష్టిస్తోంది. ఇటీవల ఈ %ూఖఌ% గంటకు 222 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని సాధించడం ద్వారా దాని వేగం, పనితీరును నిరూపించుకుంది. ఇప్పుడు ఇది మిమ్మల్ని ఆశ్చర్యపరిచే మరో రికార్డును నెలకొల్పింది. టాటా సియెర్రా 12 గంటల్లో అత్యధిక మైలేజీని సాధించడం ద్వారా కొత్త రికార్డును స ృష్టించింది. ఇది ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు అయ్యింది. ఈ రికార్డు లీటరుకు 29.9 కిలోమీటర్లు. ఇది దేశంలోని మునుపటి రికార్డును బద్దలు కొట్టింది. ఇండోర్‌లోని హై-స్పీడ్ టెస్టింగ్ ఫెసిలిటీ అయిన %చీూు=ూశ%లో పిక్సెల్ మోషన్ అనే బ ృందం, టాటా మోటార్స్ నుండి వచ్చిన సరికొత్త సియెర్రాతో కలిసి, నవంబర్ 30, 2025న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు నిరంతరం డ్రైవింగ్ చేయడం ద్వారా ఈ ఘనతను సాధించింది. డ్రైవర్ మార్పు కోసం వాహనం కొద్దిసేపు నిలిపివేశారు. ఈ సమయంలో టాటా సియెర్రా లీటరుకు 29.9 కిలోమీటర్ల మైలేజీని ఇచ్చింది. ఈ రికార్డు వెనుక టాటా కొత్త 1.5-లీటర్ హైపెరియన్ పెట్రోల్ ఇంజిన్ ఉంది. ఇది అదుతేమైన మైలేజ్, మ ృదువైన పరుగు, శక్తి, డ్రైవింగ్ సౌలభ్యం కోసం రూపొందించినట్లు కంపెనీ పేర్కొంది. ఈ ఇంజిన్ పెరిగిన టార్క్‌ను అందించే, ఇంజిన్ లోపల ఘర్షణను తగ్గించే ప్రత్యేకమైన మండే వ్యవస్థను కలిగి ఉంది. సియెర్రా విడుదలైన వెంటనే ఇంత జాతీయ సామర్థ్య రికార్డును సాధించడం పట్ల చాలా గర్వపడుతున్నామ ని టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ మోహన్ సావ్కర్ అన్నారు. హైపెరియన్ ఇంజిన్ పెట్రోల్ ఇంజిన్ల సామర్థ్యాన్ని పెంచడానికి రూపొందించారు. ఈ రికార్డు దానిని రుజువు చేస్తుంది. ఇది సియెర్రాను కస్టమర్లకు మరింత ప్రత్యేకంగా చేస్తుంది.

## మద్యం మత్తులో ఆటో డ్రైవర్

## ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను బెదిరింపు..

నిజామాబాద్ **ఆకాంక్ష డిసెంబర్ 14 :** నిజామాబాద్ జిల్లాలో జరిగిన సంఘటనలో మద్యం మత్తులో ఉన్న ఆటో డ్రైవర్ ఒక వినూత్న మర్మం సృష్టించాడు.నగరంలోని భగత్ సింగ్ చౌరస్తా వద్ద ఆటో నిలిపి, విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై ఆటో డ్రైవర్ బెదిరింపులకు పాల్పడడం స్థానికులకు ఆగ్రహానికి కారణమైంది.వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారుల కథనం ప్రకారం, శనివారం రాత్రి ఆటో డ్రైవర్ రోడ్డుపై ఆటో నిలిపి వెళ్లాక, ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ అతను రోడ్డుపై నుండి ఆటోను తీయమని సూచించారు. అయితే, మద్ద మత్తులో ఉన్న ఆటోడ్రైవర్ స్పందించి కానిస్టేబుల్‌పై కఠినంగా తిరిగి ఎదురుచూపులు చూపాడు.ఈ సంఘటన స్థానికుల మధ్య తీవ్ర ఆందోళన సృష్టించింది. ట్రాఫిక్ అధికారులు మరియు వన్ టౌన్ పోలీసులు వెంటనే చర్యలకు దిగగా, ఆటో డ్రైవర్‌పై కఠినతరమైన నోటీసులు జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. స్థానికులు ఈ ఘటనపై పోలీసుల చర్యలను సమర్థిస్తూ, నగర రహదారుల భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ సంఘటన నిజామాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, మద్దతు వాతావరణంలో విధులు నిర్వహించాల్సిన పోలీసుల భద్రతపై కొత్త ప్రశ్నలను సృష్టించింది.ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ఎగిరిన గులాబీ జెండా...

## ఆఫర్ అస్సలు మిస్సవ్వకండి.. ఐఫోన్ 15 ప్రోపై

## రూ.71,000 వరకు తగ్గింపు..!

అత్యంత విశ్వసనీయమైన, అదుతేమైన ఫ్లాగ్‌షిప్ ఫోన్‌లలో ఒకటిగా ఉంది. ఆపిల్ అధికారికంగా దానిని నిలిపివేసినప్పటికీ, జియోమార్ట్‌లో గణనీయమైన తగ్గింపు తర్వాత ఐఫోన్ 15 ప్రో తిరిగి వార్తల్లోకి వచ్చింది. మీరు ఎక్కువ ఖర్చు లేకుండా ప్రీమియం.. ఐఫోన్ ప్రియులకు ఆదిరిపోయే శుభవార్త ఉంది. ఐఫోన్ 15 ప్రోను అధిక మొత్తంలో తగ్గింపును అందుకోవచ్చు.15 ప్రో లాంచ్ అయి రెండు సంవత్సరాలకు పైగా అయ్యింది. అలాగే ఇది ఇప్పటికీ అందుబాటులో ఉన్న అత్యంత విశ్వసనీయమైన, అదుతేమైన ఫ్లాగ్‌షిప్ ఫోన్‌లలో ఒకటిగా ఉంది. ఆపిల్ అధికారికంగా దానిని నిలిపివేసినప్పటికీ, జియోమార్ట్‌లో గణనీయమైన తగ్గింపు తర్వాత ఐఫోన్ 15 ప్రో తిరిగి వార్తల్లోకి వచ్చింది. మీరు ఎక్కువ ఖర్చు లేకుండా ప్రీమియం ఐఫోన్‌కు మారాలని చూస్తున్నట్లయితే ఈ డీల్ మీకు ఉత్తమమైనది కావచ్చు. ఇప్పుడు ఈ ఫోన్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌లను అన్వేషిద్దాం.

# మంత్రి పొంగులేటి ఇలాకాలో బీఆర్ఎస్ ఘన విజయం....

### 3 మేజర్ గ్రామ పంచాయతీలు బీఆర్ఎస్ కైవసం...

ఖమ్మం.**ఆకాంక్ష డిసెంబర్ 14 :** ఖమ్మం జిల్లా రాజకీయ పటంలో మరోసారి గులాబీ పార్టీ తన సత్తాను చాటుకుంది.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇలాకాగా పేరొందిన ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ఘన విజయాన్ని నమోదు చేసింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల తీర్పు గులాబీ పార్టీకే అనుకూలంగా నిలిచింది.జిల్లాలో అతిపెద్ద మూడు మేజర్ గ్రామ పంచాయతీలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంది.నేలకొండపల్లి, చెరువు మాదారం,రాజేశ్వరపురం గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘనంగా విజయం సాధించారు.ఈ ఫలితాలతో జిల్లా రాజకీయ వాతావరణం పూర్తిగా మారిపోయింది. గ్రామ స్థాయిలో బీఆర్ఎస్ బలం మరింత పెరిగిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ప్రజల నమ్మకం గులాబీ పార్టీపైనే ఉందని ఈ ఎన్నికలు నిరూపించాయి.ప్రత్యర్థి పార్టీలకు ఈ ఫలితాలు గట్టి ఎదురుదెబ్బగా మారాయి. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే విజయానికి కారణమని పార్టీ నేతలు చెబుతున్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రజలను ఆకట్టుకున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.గ్రామాల్లో సాగిన ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను తెలుసుకున్నారు. వాటికి పరిష్కారాలు చూపిస్తామన్న హామీ ఇచ్చారు. దీంతో గ్రామీణ ఓటర్లు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారు.ముఖ్యంగా యువత, మహిళల మద్దతు గులాబీ పార్టీకే లభించింది. రైతాంగం కూడా బీఆర్ఎస్ అభ్యర్థులకే ఓటు వేసింది. వ్యవసాయానికి అందుతున్న మద్దతు ఈ నిర్ణయానికి కారణమైంది.సాగునీటి సదుపాయాలు, రుణమాఫీ వంటి పథకాలు గుర్తొచ్చాయి.గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు ప్రజల కళ్లముందే ఉన్నాయి.రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు మెరుగయ్యాయి.ఈ అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ కావాలన్న భావన బలపడింది.అందుకే ఓటర్లు గులాబీ పార్టీకి పట్టం కట్టారు. నేలకొండపల్లి మండలంలోని చెరువు మాదారం గ్రామ పంచాయతీ ఎన్నికలు కీలకంగా మారాయి.ఈ గ్రామ పంచాయతీ



ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి అమరగాని ఎల్లయ్య ఘన విజయం సాధించారు. 343 ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థిని ఓడించారు.ఈ మెజారిటీ గ్రామంలో గులాబీ పార్టీకి ఉన్న బలాన్ని స్పష్టంగా చూపించింది.ఎన్నికల ఫలితాలు వెలువడగానే బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేసుకున్నారు. గ్రామ వీధుల్లో గులాబీ జెండాలు ఎగురవేశారు. మిఠాయిలు పంచుకుంటూ విజయాన్ని జరుపుకున్నారు. అమరగాని ఎల్లయ్యను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.ఈ విజయం ప్రజల ఆశీర్వాదమేనని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తానన్నారు. చెరువు మాదారం గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ ఖాతాలో చేరడం చరిత్రాత్మకమని పార్టీ నేతలు పేర్కొన్నారు.ఇది మేజర్ గ్రామ పంచాయతీ కావడంతో రాజకీయ ప్రాధాన్యం ఎక్కువగా ఉంది.ఇక్కడ విజయం సాధించడం పార్టీకి మరింత బలాన్ని ఇచ్చింది.అలాగే నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కూడా బీఆర్ఎస్ కైవసం అయింది. రాజేశ్వరపురం గ్రామ పంచాయతీలోనూ గులాబీ పార్టీ విజయం సాధించింది.మూడు మేజర్ గ్రామ పంచాయతీలను ఒకేసారి గెలుచుకోవడం విశేషంగా మారింది.ఈ ఫలితాలు జిల్లాలో బీఆర్ఎస్ ఆధిపత్యాన్ని చాటుతున్నాయి. మంత్రి పొంగులేటి ఇలాకాలో ఈ విజయం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రజలు ప్రభుత్వం పనితీరుపై సంతృప్తిగా ఉన్నారన్న సంకేతంగా భావిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు బీఆర్ఎస్ పట్టు కొనసాగుతోందని నేతలు అంటున్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇస్తున్నారు.గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని చెబుతున్నారు. స్వచ్ఛత,తాగునీరు, రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెడతామని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ ఎన్నికల ఫలితాలు ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పుకు నిదర్శనంగా నిలిచాయి. గ్రామీణ రాజకీయాల్లో బీఆర్ఎస్ పాత్ర మరింత బలపడింది. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో గులాబీ పార్టీకి ఇది కీలక మలుపుగా మారింది. భవిష్యత్తులో జరిగే ఎన్నికలకు ఈ ఫలితాలు దిశానిర్దేశం చేస్తాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# సంక్రాంతికి ఊరెళ్లేవారికి గుడ్ న్యూస్..

# స్పెషల్ ట్రైన్స్‌ను ప్రకటించిన రైల్వే.. బుకింగ్స్ ఎప్పటినుంచంటే..



సంక్రాంతి పండుగకు సొంతూరు వెళ్లేవారికి భారతీయ రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది.. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం స్పెషల్ ట్రైన్స్ ను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.. సంక్రాంతి పండుగ రద్దీ ద ృష్ట్యా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు తెలిపింది.. 2026 జనవరి 4వ తేదీ నుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే తెలిపింది. సంక్రాంతికి ఊరెళ్లేవారికి గుడ్ న్యూస్.. స్పెషల్ ట్రైన్స్‌ను ప్రకటించిన రైల్వే.. బుకింగ్స్ ఎప్పటినుంచంటే.. సంక్రాంతి పండుగకు సొంతూరు వెళ్లేవారికి భారతీయ రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది.. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం స్పెషల్ ట్రైన్స్ ను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.. సంక్రాంతి పండుగ రద్దీ ద ృష్ట్యా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు తెలిపింది.. 2026 జనవరి 4వ తేదీ నుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే తెలిపింది. సికింద్రాబాద్ నుంచి విజయవాడ మీదుగా.. ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర ప్రాంతాలకు, అలాగే ఇతర రాష్ట్రాలకు ఈ రైళు నడపనున్నారు. ఈ ప్రత్యేక రైళ్లలో 1%ూజ, 2ూజ, 3ూజ%, స్లీపర్, జనరల్, సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. ఈ రైళ్లకు ముందస్తు రిజర్వేషన్లు 2025 డిసెంబర్ 14వ తేదీ (ఆదివారం) ఉదయం 08.00 గంటల నుండి ప్రారంభమవుతాయని అధికారులు ప్రకటనలో తెలిపారు.

**స్పెషల్ ట్రైన్లు.. తేదీల వివరాలు ఇలా..**

07263 కాకినాడ టౌన్ వికారాబాద్ 08.01.2026
07264 వికారాబాద్ కాకినాడ టౌన్ 09.01.2026
07279 కాకినాడ టౌన్ -సికింద్రాబాద్ 10.01.2026
07280 సికింద్రాబాద్ కాకినాడ టౌన్ 11.01.2026
07261 సికింద్రాబాద్ కాకినాడ టౌన్ 09.01.2026, 11.01.2026 13.01.26
07262 కాకినాడ టౌన్ సికింద్రాబాద్ 10.01.2026 12.01.2026
07265 తిరుపతి- వికారాబాద్ 09.01.2026
07271 వికారాబాద్ కాకినాడ టౌన్ 10.01.2026 12.01.2026
07272 కాకినాడ టౌన్ వికారాబాద్ 11.01.2026
07273 సికింద్రాబాద్ కాకినాడ టౌన్ 12.01.2026
07261 కాకినాడ టౌన్ లింగంపల్లి/ వికారాబాద్ 17.01.26
07262 వికారాబాద్ / లింగంపల్లి కాకినాడ టౌన్ 18.01.26
07265 కాకినాడ టౌన్ వికారాబాద్ 18.01.26
07266 వికారాబాద్ కాకినాడ టౌన్ 19.01.26
07261 కాకినాడ టౌన్ వికారాబాద్ / లింగంపల్లి 19.01.26
07262 వికారాబాద్ / లింగంపల్లి కాకినాడ టౌన్ 20.01.26
07244 వికారాబాద్ నరసాపూర్ 09.01.26 11.01.26
07245 నరసపూర్ వికారాబాద్ 10.01.26
07246 నరసపూర్ సికింద్రాబాద్ 12.01.26
07247 సికింద్రాబాద్ నరసాపూర్ 13.01.26
07247 సికింద్రాబాద్ నరసాపూర్ 09.01.26
07248 నరసపూర్ వికారాబాద్ 10.01.26 %ఆ 12.01.26
07249 వికారాబాద్ నరసపూర్ 11.01.26
07250 నరసపూర్ వికారాబాద్ 09.01.26 %ఆ 11.01.26
07251 వికారాబాద్ నరసాపూర్ 10.01.26 %ఆ 12.01.26
07253 వికారాబాద్ నరసాపూర్ 12.01.26
07254 నరసపూర్ వికారాబాద్ 13.01.26
07257 నరసపూర్ లింగంపల్లి / వికారాబాద్ 17.01.2026
07258 వికారాబాద్ / లింగంపల్లి నరసపూర్ 18.01.2026
07259 నరసపూర్ వికారాబాద్ / లింగంపల్లి 18.01.2026
07260 వికారాబాద్ / లింగంపల్లి నరసపూర్ 19.01.2026

## బిగ్ న్యూస్! 50 పైసలు, 1 రూపాయి నాణేలు నిలిపివేశారా? ఆర్బీఐ ఏం చెప్పింది!




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సందేశంలో "వేర్వేరు డిజైన్లతో కూడిన నాణేల గురించి మీరు అయోమయంలో ఉన్నారా? అలా అయితే, ఒకే విలువ కలిగిన నాణేలు, వేర్వేరు డిజైన్లను కలిగి ఉన్నప్పటికీ, ఒకేసారి చెలామణిలో కొనసాగుతాయని.. మీరు మీ లావాదేవీలలో 50 పైసలు, 1 రూపాయి నాణేలను అంగీకరించకపోతే ఈ ఇనార్మేషన్ మీ కోసమే. ఈ రెండు నాణేలు ఇతర నాణేల మాదిరిగానే చెల్లుబాటు అయ్యే కరెన్సీ. 2, 5, 10 రూపాయల నాణేల వంటి 50 పైసలు, 1 రూపాయి నాణేలు పూర్తిగా చట్టబద్ధమైనవని, ఎటువంటి ఆందోళనలు లేకుండా అంగీకరించవచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) ఇటీవల ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. ఈ నాణేలను చెల్లింపుగా అంగీకరించడంలో వెనుకాడవద్దని ఆర్బీఐ పౌరులకు విజ్ఞప్తి చేసింది. దేశంలో నాణేల నిజమైన స్థితి, చెల్లుబాటు గురించి గందరగోళాన్ని తొలగించడానికి ఇది ముఖ్యమైనది.

**రిజర్వ్ బ్యాంక్ అవగాహన పెంచుతోంది:**

ఈ నాణేల గురించి ప్రజలకు అవగాహన పెంచుతూ రిజర్వ్ బ్యాంక్ నిరంతరం సందేశాలను పంపుతోంది. 50 పైసలు, 1 రూపాయి నాణేల విషయంలో ప్రజల్లో సంకోచం ఉందని మునుపటి నివేదికలు సూచించాయి. కానీ ఇప్పుడు ఈ నాణేలు అధిక విలువ కలిగిన నాణేల మాదిరిగానే చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. దీని అర్థం ప్రజలు ఇప్పుడు ఈ నాణేలతో భయం లేదా సంకోచం లేకుండా లావాదేవీలు చేయవచ్చు. దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి ప్రజలు 50 పైసలు లేదా 1 రూపాయి నాణేలను అంగీకరించడానికి ఇష్టపడటం లేదని ఫిర్యాదులు వచ్చాయి. ఇది సరైనది కాదని ఆర్బీఐ చెబుతోంది.

**10 రూపాయల నాణెం గురించి గందరగోళం:**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) తన సందేశంలో "వేర్వేరు డిజైన్లతో కూడిన నాణేల గురించి మీరు అయోమయంలో ఉన్నారా? అలా అయితే, ఒకే విలువ కలిగిన నాణేలు, వేర్వేరు డిజైన్లను కలిగి ఉన్నప్పటికీ, ఒకేసారి చెలామణిలో కొనసాగుతాయని తెలుసుకోండి. 50 పైసలు రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 నాణేలు అన్నీ చట్టబద్ధమైనవి. అలాగే చాలా కాలం పాటు చెలామణిలో ఉంటాయి. నాణేల గురించి తప్పుదారి పట్టించే సమాచారం లేదా పుకార్లను నమ్మవద్దు. సంకోచం లేకుండా వాటిని అంగీకరించండి అని ఆర్బీఐ సూచిస్తోంది

## ఉపాధి హామీ కూలీలకు గుడ్ న్యూస్.. పెరిగిన పైసలు, పనిదినాలు.. ఎంతంటే..?




మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మారింది. పని దినాలతో పాటు రోజువారీ వేతనాన్ని సైతం కేంద్రం పెంచింది. ఈ పథకం కోసం కేంద్రం రూ.1.51 లక్షల కోట్లు కేటాయించింది. ఇది గ్రామీణ కార్మికులకు ఆర్థిక భద్రతను, జీవనోపాధిని పెంచుతుంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ పథకం పేరును మార్చడంతో పాటు పని దినాల సంఖ్యను, కనీస వేతనాన్ని పెంచుతూ కేంద్ర కేబినెట్ కీలక నిర?యం తీసుకుంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన ఈ బిల్లు ప్రకారం.. ఉపాధి హామీ పథకంలో మూడు ప్రధాన మార్పులు జరిగాయి. ఉపాధి హామీ పథకం పేరును అధికారికంగా పూజ్య బాపు గ్రామీణ రోజుగార్ యోజనగా మారుస్తూ నిర?యం తీసుకున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి భద్రతను పెంచేందుకు, ఈ పథకం కింద హామీ ఇచ్చే పని దినాల సంఖ్యను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచారు. గ్రామీణ కార్మికులకు మరింత ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో రోజువారీ కనీస వేతనాన్ని రూ. 240కి సవరించారు. ఇక ఈ పూజ్య గ్రామీణ రోజ్‌గార్ యోజన కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1.51 లక్షల కోట్లు కేటాయించింది.

**పథకం నేపథ్యం ప్రయోజనాలు**

ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాల జీవనోపాధి భద్రతను పెంచడం. ముఖ్యంగా వ్యవసాయం తక్కువగా ఉండే సమయంలో ఈ పథకం కోట్లాది మంది గ్రామీణ కార్మికులకు ఆర్థికంగా మద్దతు ఇస్తుంది. ఈ పథకం 2005లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ద్వారా పేరుతో ప్రారంభించారు. గ్రామీణ రోడ్లు, చెరువులు తవ్వకం, నీటి సంరక్షణ, కాలువలు స ృష్టించడం వంటి మౌలిక సదుపాయాల పనులను ఈ పథకం కింద చేపడతారు. గ్రామీణ కుటుంబాలకు మద్దతు ఇవ్వడం, నగరాలకు వలసలను తగ్గించడం, గ్రామ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో ఇది కీలక పాత్ర పోషించింది.

## దక్షిణాఫ్రికాతో రెండో టీ-20, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా..



టీమిండియా మరో సమరానికి సిద్ధమవుతోంది. ధర్మశాల వేదికగా దక్షిణాఫ్రికాతో మూడో టీ-20 ఆడడానికి రెడీ అవుతోంది. ఇప్పటికే జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా ఉన్నాయి. కటక్ మ్యాచ్‌లో టీమిండియా, ముల్లాన్‌పూర్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించి సమఉజ్జీలుగా ఉన్నాయి. టీమిండియా మరో సమరానికి సిద్ధమవుతోంది. ధర్మశాల వేదికగా దక్షిణాఫ్రికాతో మూడో టీ-20 ఆడడానికి రెడీ అవుతోంది. ఇప్పటికే జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా ఉన్నాయి. కటక్ మ్యాచ్‌లో టీమిండియా, ముల్లాన్‌పూర్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించి సమఉజ్జీలుగా ఉన్నాయి. ధర్మశాలలో గెలిచి సిరీస్‌లో ముందడుగు వేయాలని ఇరు జట్లు కృత నిశ్చయంతో ఉన్నాయి టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో దక్షిణాఫ్రికా జట్టు బ్యాటింగ్‌కు రెడీ అవుతోంది. అక్షర్ పటేల్, బుమ్రా ఈ మ్యాచ్ ఆడడం లేదని సూర్యకుమార్ ప్రకటించాడు. వారిద్దరి స్థానంలో హర్షిత్ రాణా, కుల్‌దీప్ యాదవ్ తుది జట్టులో చోటు దక్కించుకున్నారు. మరి, ఈ మ్యాచ్‌లో విజయం ఎవరిని వరిస్తుందో చూడాలి భారత్: అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబె, జితేష్ శర్మ, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.దక్షిణాఫ్రికా: హెన్రిక్స్, క్వింటన్ డికాక్, ఐడెన్ మార్‌క్రమ్, బ్రెవిస్, ట్రిస్టన్ స్టబ్స్, డొనావన్ ఫెరీరా, మార్కో యన్సెన్, కార్బిన్ బాష్, అన్రిచ్ నోకియా, లుంగి ఎంగిడి, బార్ట్‌మన్

## కష్టాలను ఎదిరించి.. కోట్లమంది హృదయాల్లో నిలిచిన మెస్సీ



స్టార్ ఫుట్‌బాలర్ లియోనెల్ మెస్సీ ప్రస్తుతం హైదరాబాద్‌లో సందడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మెస్సీ జీవితం గురించి చాలా మంది ఇంటర్నెట్‌లో సెర్చ్ చేస్తున్నారు. జీవితంలో ఎన్నో స్ట్రగుల్స్ అనుభవించి.. నేడు కోట్ల మంది హృదయాల్లో స్థానం సంపాదించారు. ఆయనపై ప్రత్యేక కథనం మీకోసం...ఇంటర్నెట్ డెస్క్: మెస్సీ ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాలర్ అయ్యాడంటే అది అతడి అమ్మమ్మ సెలియా ఒలివేరా చలవే. సాకర్‌ను కెరీర్‌గా ఎంచుకోవాలని మెస్సీ చిన్నప్పుడే నిర్ణయించుకున్నాడు. కానీ పొట్టిగా ఉండడంతో ఆటకు పనికి రాడని స్వస్థలం రొసారియోలో కోచ్‌లు ఎద్దేవా చేశారు. కానీ ప్రొఫెషనల్ ఫుట్‌బాలర్‌గా ఎదిగే సత్తా, నైపుణ్యాలు మనుమడికి పుష్కలంగా ఉన్నాయని భావించిన సెలియా..కోచ్‌లను ఒప్పించి శిక్షణ ఇప్పించారు. ఆమె నమ్మకం వమ్ముకాలేదు. అలా మెస్సీ దిగ్గజ సాకర్ ఆటగాడయ్యాడు. అయితే మెస్సీకి 11 సంవత్సరాల వయస్సులో సెలియా కన్నుమూశారు. దాంతో అతడి గుండె బద్దలయ్యింది. ఆ విషాదం నుంచి కోలుకొని తిరిగి ఆటపై



మనసు లగ్నం చేయడానికి మెస్సీకి చాలాకాలం పట్టింది. అమ్మమ్మకు నివాళిగా..తాను చేసిన ప్రతి గోల్ తర్వాత మెస్సీ తన రెండు చేతులు ఆకాశంవైపు చూపుతుంటాడు. హార్మోన్ లోపంతో అనారోగ్యం.. చిన్నతనం నుంచి మెస్సీ ఎంతో సిగ్గూ.. బిడియంతో ఉండేవాడు. దీంతోపాటు ఎత్తు కూడా తక్కువే. కానీ, ఎప్పుడైతే ఫుట్‌బాల్‌ను టచ్ చేశాడో.. అతడిలో ఏదో తెలియని అనుభూతి.. సంతోషంతో ముఖం వెలిగిపోయింది. ఇక్కడి నుంచి సర్వం మారిపోయింది. ఎప్పుడో ఒక్కసారి మాట్లాడే పిల్లవాడు.. హఠాత్తుగా డ్రిబ్లింగ్, పాస్‌లు, గోల్స్‌తోనే తన ఆనందాన్ని వ్యక్తం చేయడం ఆరంభించాడు. అయితే, 11 ఏళ్ల వయసులో హార్మోన్ ఎదుగుదల లోపం (హార్మోన్ గ్రోత్ డెఫిషియెన్సీ) బయటపడడంతో సాకర్‌లో అతడి మనుగడ ప్రశ్నార్థకమైంది. ఎన్నో క్లబ్‌లు అతడి ప్రతిభను కొనియాడినా.. చికిత్స ఖర్చులు భరించేందుకు వెనకడుగేశాయి. కానీ, బార్సిలోనా క్లబ్ ముందుకురావడంతో కెరీర్ మలుపు తిరిగింది. 'న్యాప్కిన్'పై కాంట్రాక్ట్.. ఎదురులేని పోరాటం.. న్యాప్కిన్ కాంట్రాక్ట్.. బార్సి లోనా ఫుట్‌బాల్ క్లబ్ చారిత్రక ఘట్టాల్లో ఒకటి. 2000 సంవత్సరంలో ఆ క్లబ్ యూత్ అకాడమీ లా మాసా లో ట్రయల్స్ కోసం మెస్సీ అర్జెంటీనా నుంచి బార్సిలోనా వచ్చాడు. అతడి ప్రతిభా పాటవాలు బార్సిలోనా యాజమాన్యాన్ని అబ్బురపరిచినా.. ఒప్పందంపై చర్చలు కొలిక్కి రాలేదు. కానీ, మెస్సీని వదులుకోరాదనుకున్న ఆ క్లబ్ టెక్నికల్ డైరెక్టర్ కార్లోస్ రెక్సాచ్.. చివరకు యాజమాన్యాన్ని ఒప్పించి అప్పటికప్పుడే అగ్రిమెంట్ కుదిర్చాడు. కానీ ఒప్పందం రాసుకొనేందుకు తెల్ల పేపర్ లేకపోవడంతో అక్కడి ఓ పేపర్ న్యాప్కిన్‌పై అగ్రిమెంట్ రాసి మెస్సీ తండ్రి జార్జ్, రెక్సాచ్ సంతకాలు చేశారు. ఆ ఏడాది డిసెంబరు 14న జరిగిన ఈ ఘటనను 'ఇది ఒక కాంట్రాక్ట్ కాదు.. నవ శకానికి నాంది' అని సాకర్ పండితులు అభివర్ణిస్తారు. ఈ న్యాప్కిన్‌ను గతేడాది వేలం వేస్తే ఏకంగా రూ. 8 కోట్లకు పైగా అమ్ముడవడం ఆటలో మెస్సీ శక్తి, సామర్థ్యాలకు నిదర్శనం. చిన్నప్పుడు అనారోగ్యంపాలైన మెస్సీ..ఏ అర్జెంటీనా చిన్నారీ వాటిని ఎదుర్కోకూడదని తలిచాడు. తన ఫౌండేషన్ తరపున ఎందరో అర్జెంటీనా చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్నాడు. వారికి స్పెయిన్‌లో చికిత్స చేయించి, తిరిగి అర్జెంటీనా తీసుకురావడం, వారు కోలుకొనేందుకు అయ్యే ఖర్చు వరకు మొత్తం తానే భరిస్తున్నాడు. అంతేకాదు కొన్ని ప్రత్యేక చికిత్సలకు సంబంధించి అర్జెంటీనా వైద్యులు స్పెయిన్‌లో శిక్షణ పొందేందుకు అవసరమైన ఆర్థిక సాయమూ చేస్తున్నాడు. దర్పం మచ్చుకైనా లేదు విఖ్యాత ఫుట్‌బాలర్‌గా పేరు ప్రఖ్యాతులు..వేలాది కోట్ల ఆస్తి..అయినా హంగు, ఆర్భాటం, దర్పం మచ్చుకైనా కనిపించవు మెస్సీలో. 'ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి' అనే సామెతకు నిలువుటద్దంగా నిలుస్తాడు. లగ్జరీలకు అతడు ఆమడ దూరంలో ఉంటాడు. పైగా..' ఫుట్‌బాల్‌ను అమితంగా ఇష్టపడే రొసారియోకు చెందిన సాధారణ బాలుడిని' అని మెస్సీ అనడం అతడి వినమ్రతకు నిదర్శనం. మ్యాచ్‌కు ముందు వాంతులు.. తొలి నాళ్లలో మ్యాచ్‌లకు ముందు మెస్సీ ఎంతో ఆందోళన చెందేవాడు. దరిమిలా వాంతులు చేసుకొనేవాడు. ఒక్కోసారి మ్యాచ్ మధ్యలోనూ వాంతులయ్యేవి. ఆహారం విషయంలో పట్టింపులు లేకుండా వ్యవహరించడంతో అలా అయ్యేదట. తర్వాత డైట్ విషయంలో కఠినంగా ఉండడంతో వాంతుల సమస్య తగ్గిపోయింది. ఎడారి'లో దాహం తీరింది.. 2022 కతార్‌లో జరిగిన ఫిఫా వరల్డ్‌కప్.. ఒకరకంగా మెస్సీకి చివరి అవకాశం. మెగా టోర్నీ తొలి మ్యాచ్‌లోనే సౌదీ అరేబియా చేతిలో ఓటమి. ఇంత గొప్ప ఆటగాడి కెరీర్ వరల్డ్‌కప్‌ను అందుకోకుండానే ముగుస్తుందా? అనే నిర్వేదం. కానీ, డీలా పడిన జట్టులో స్ఫూర్తిని రగిల్చిన మెస్సీ.. వరుస విజయాలతో జట్టును ఫైనల్‌కు చేర్చాడు. ఫ్రాన్స్‌తో టైటిల్ ఫైట్‌లో డ్రామా నడిచినా.. షూటౌట్‌లో అర్జెంటీనాను గెలిపించిన మెస్సీ.. 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్'గా తనపేరును చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించుకొన్నాడు. ఆ అవార్డు ఎనిమిది సార్లు.. 'బాలన్ డి వోర్' అవార్డు సాకర్ ఆటగాళ్లకిచ్చే అత్యంత ప్రతిష్ఠాత్మకమైనది. అలాంటి ఈ పురస్కారాన్ని మెస్సీ ఏకంగా ఎనిమిది సార్లు గెలుచుకోవడం విశేషం. ఈ అవార్డును ఇన్నిసార్లు బహుశా మరే ఫుట్‌బాలర్ చేరుకోకపోవచ్చు. ఇంకా..ప్రపంచ కప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే ప్లేయర్‌కు ప్రదానం చేసే 'గోల్డెన్ బాల్'ను రెండుసార్లు (2014,. 2022) అందుకున్నదీ మెస్సీనే. ఇప్పటికీ చెదరని రికార్డు.. మెస్సీ పేరిట ఓ రికార్డు ఇప్పటికి పదిలంగా ఉంది. అదేంటంటే..ఒక కేలండర్ ఇయర్‌లో అత్యధిక గోల్స్ చేయడం. 2012లో 91 గోల్స్ కొట్టాడు. ఇంకా..ఒకే క్లబ్, (బార్సిలోనా) తరపున అత్యధికంగా 672 గోల్స్ చేసిన రికార్డూ లియోనెల్ సొంతం. లా లిగా టోర్నీలో అత్యధిక గోల్స్ (474) కూడా మెస్సీ పేరిటే రికార్డు ఉంది. టియాగో కారు అలా.. 2016లో టాటా గ్రూప్ విడుదలజేసిన టియాగో కారుకు అంతకుముందు జికా అన్న పేరుండేది. ఆ సమయంలో జికా వైరస్ ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న సమయంలో జికా పేరును మార్చాలని టాటా గ్రూప్ అనుకుంది. అప్పుడు టాటా సంస్థకు లియోనెల్ మెస్సీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నాడు. మెస్సీ పెద్ద కుమారుడి పేరు థియాగో. ఈ పేరు కలిసొచ్చేలా జికాకు మార్పులు చేసి టాటా టియాగో అన్న కొత్త కారును మార్కెట్‌లోకి విడుదలజేసింది టాటా సంస్థ. దీంతో ఈ కార్ల విక్రయాలు భారీగా జరిగి టాటా సంస్థ లాభాలు గడించింది. అలా..టాటా గ్రూప్‌కు మెస్సీతో ప్రత్యేక అనుబంధం ఏర్పడింది.

# టీమిండియా పుంజుకుంటుందా?.. నేడు మూడో టీ20



తొలి టీ20 భారత్ గెలిచింది. రెండో టీ20 సౌతాఫ్రికా నెగ్గింది. ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్లు 1-1 సమవుజ్జీలుగా ఉన్నాయి. నేడు ధర్మశాల వేదికగా మూడో టీ20 జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి లీడ్‌లోకి వెళ్లాలని టీమిండియా పట్టుదలతో ఉంది. గత మ్యాచ్‌లో భారత జట్టు ప్రదర్శన ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేదు. ముందుగా బంతితో.. ఆ తర్వాత బ్యాటుతో చేతులెత్తేసి ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఓటమి కంటే భారత ప్లేయర్ల ఆడిన తీరు కాస్త ఆందోళనకరంగానే ఉంది. కాబట్టి, మూడో టీ20లో భారత జట్టు లోపాలను సరిదిద్దుకుని మెరుగుపడాల్సిన అవసరం ఉంది. సూర్య, గిల్.. ఇంకెప్పుడు అటీ20 వరల్డ్ కప్‌కు ఇంకెంతో సమయం లేదు. ఈ పరిస్థితుల్లో కెప్టెన్ సూర్యకుమార్, శుభ్‌మన్ గిల్ ఫామ్ జట్టును టెన్షన్ పెడుతోంది. కొంతకాలంగా వీరిద్దరూ టీ20ల్లో పేలవ ఫామ్‌తో జట్టుకు భారంగా మారారు. టీ20ల్లో సూర్య హాఫ్ సెంచరీ చేసి ఏడాదవుతోంది. ఈ సిరీస్‌లో సూర్య, గిల్ ప్రదర్శన పేలవంగా ఉంది. సూర్య వరుసగా 12, 5 రన్స్ చేయగా.. గిల్ 4, 0 పరుగులు చేశాడు. దీంతో వీరిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికీ వీరిద్దరు ఫామ్ అందుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే ప్రపంచకప్ బెర్తులు డౌటే. మరోవైపు, యువ సంచలనం అభిషేక్ శర్మ కూడా ఈ సిరీస్‌లో నిరాశపర్చడం అందరినీ ఆశ్చరిపరుస్తోంది. టీ20ల్లో ధనాధన్ ఇన్నింగ్స్‌లతో స్టార్ అయిపోయిన అతను 17, 17 పరుగులే చేశాడు. అతను కూడా పుంజుకోవాల్సి ఉంది. గత రెండు మ్యాచ్‌ల్లోనూ టాపార్డర్ విఫలమవడం భారత బ్యాటింగ్‌పై తీవ్ర ప్రభావం చూపింది. హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ మాత్రమే టచ్‌లో ఉన్నారు. జితేశ్, దూబె కూడా పెద్దగా ఆకట్టుకుంది లేదు. మొత్తంగా బ్యాటింగ్ పరంగా భారత జట్టు చాలా మెరుగుపడాలని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు. బుమ్రా మ్యాజిక్ ఎక్కడ? ప్రత్యర్థులకు బుమ్రా అంటే దడ. అతని బౌలింగ్ ఎదుర్కోవాలంటే బెంబేలెత్తిపోవాల్సిందే. అలాంటిది టీ20 సిరీస్‌లో బుమ్రా మ్యాజిక్ కనిపించడం లేదు. తొలి టీ20లో రెండే వికెట్లు తీసిన అతను.. రెండో మ్యాచ్‌లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అంతేకాకుండా భారీగా పరుగులు సమర్పించాడు. పవర్ ప్లేలోనే ప్రత్యర్థి జట్టును బలహీనపర్చే అతను ప్రస్తుత సిరీస్‌లో మాత్రం తొలి 6 ఓవర్లలో వికెట్లు తీయలేకపోతున్నాడు. అర్ష్‌దీప్ కూడా అత్యుత్తమ ప్రదర్శన చేయడం లేదు. మూడో టీ20లో వీళ్లిద్దరూ కీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. పేద పిల్లలు మట్టిలో మాణిక్యాలు.. మెస్సీతో ఫ్రెండ్లీ మ్యాచ్‌లో గురుకుల విద్యార్థులు! : సీఎం రేవంత్ పిచ్ రిపోర్టు ఈ మ్యాచ్‌లో టాస్ కీలకం కానుంది. రెండో ఇన్నింగ్స్‌లో మంచు ప్రభావం తీవ్రంగా ఉండటమే అందుకు కారణం. మంచు కారణంగా రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయడం చాలా కష్టతరం. కాబట్టి, చేజింగ్ సులభతరం కానుంది. టాస్ గెలిచిన జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకునే అవకాశాలే ఎక్కువ. 2015లో ధర్మశాలలో జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలిచింది.

# నిద్రలేవగానే ఈ పనులు చేస్తున్నారా?

## ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయంటున్న నిపుణులు!

– కఠినమైన వ్యాయామం నుంచి..

బ్రేక్?ఫాస్ట్ తినకపోవడం దాకా – ఈ

అలవాట్లు వెంటనే మానుకోవాలని సూచన



ఇప్పుడు అంతా బిజీబిజీ. కొంతమంది ఉదయం లేవగానే కాఫీ, టీ మాత్రమే తాగేసి సమయం లేదంటూ బ్రేక్‌ఫాస్ట్ తినకుండానే ఆఫీసుకి వెళ్తుంటారు. ఇలాంటి మరికొన్ని పనులు కూడా చేస్తూ ఉంటారు. ఇలా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. మరి, ఉదయం చేసే చిన్న చిన్న పొరపాట్లేంటో ఇప్పుడు తెలుసుకుందాం! కుడిపక్కకు తిరిగి : కొందరు ఉదయం నిద్ర లేచేటప్పుడు వెల్లకిలా పడుకొని అదే పొజిషన్‌లో గబుక్కున లేచి కూర్చుంటారు. కానీ అలా లేవడం వల్ల బిగుసుకుపోయిన కండరాల్లో నొప్పి వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, ఉదయం లేచేటప్పుడు కుడిపక్కకు తిరిగి నెమ్మదిగా లేవడం మంచిదంటున్నారు. ఆపై కాస్త అటూ ఇటూ కదలడం వల్ల రాత్రంతా నిశ్చలంగా ఉన్న శరీర భాగాలకు రక్తప్రసరణ మెరుగవుతుందని పేర్కొంటున్నారు. ఇదే రోజంతా మనల్ని ఉత్సాహంగా ఉంచుతుందని తెలియజేస్తున్నారు. కంగారు వద్దు : కొందరు ఉదయం త్వరగానే నిద్ర లేచినా ఆఫీసు టైం వరకు ఏదో ఒక పని చేస్తూ ఆఖరి క్షణాల్లో కంగారుగా రెడీ అవుతుంటారు. ఫలితంగా, మానసిక ఒత్తిడికి గురవుతుంటారని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, అలా జరగకుండా.. ఆ రోజుకు కావాల్సిన కాయగూరలు తరుక్కోవడం, ఆఫీసుకి వేసుకునే డ్రస్ తీసి పెట్టుకోవడం వంటి పనుల్ని ముందురోజు రాత్రే సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఫలితంగా, మరుసటి రోజు ఉదయం ఎలాంటి టెన్షనూ లేకుండా ప్రశాంతంగా నిద్ర లేవడానికి, పనులు ముగించుకోవడానికి ఆస్కారం ఉంటుందని సలహా ఇస్తున్నారు.కర్రీ పార్శిల్ తెచ్చుకుంటున్నారా? – అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోవాల్సిందే! బ్రేక్‌ఫాస్ట్ మానొద్దు! : ఆఫీస్‌కు టైం అవుతోందని బ్రేక్‌ఫాస్ట్ తినడం కూడా మానేయడం వల్ల దీర్ఘకాలంలో రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపడంతోపాటు.. ఒబెసిటీ, డయాబెటిస్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందంటున్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే బ్రేక్‌ఫాస్ట్‌కూ సమయం సరిపోతుందని సూచిస్తున్నారు. అల్పాహారం దాటవేయడం వల్ల నడుము చుట్టుకొలత, బాడీ మాస్ ఇండెక్స్ రెండింటిపైనా ప్రభావం చూపుతుందని ఓ అధ్యయనంలో పేర్కొంది. చాలామంది ఉదయం లేవగానే మొబైల్ చెక్ చేసుకోవడం, కాల్స్ మాట్లాడడం, చాటింగ్ చేయడం లాంటివి చేస్తుంటారు. ఈ క్రమంలో ప్రతికూల సమాచారం కంట పడితే మూడ్ మొత్తం అప్‌సెట్ అవుతుందంటున్నారు నిపుణులు. ఇది కూడా ఆరోగ్యానికి మంచిది కాదని చెబుతున్నారు. కాబట్టి అత్యవసర కాల్స్, మెసేజెస్ చేసే పనులుంటే తప్ప, ఉదయం లేవగానే మొబైల్స్ జోలికి వెళ్లకపోవడం మంచిదని పేర్కొంటున్నారు. దీనికి బదులుగా ఉదయం లేవగానే కాసేపు పుస్తకం చదవడం అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. దీనివల్ల మనకు తెలియని ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చని వివరిస్తున్నారు. ప్రతికూల విషయాలతో రోజును ప్రారంభించడం వల్ల మానసిక స్థితి, సృజనాత్మకత, ఉత్పాదకత, ఆత్మవిశ్వాసం తగ్గుతాయని అధ్యయనం పేర్కొంది. ఉదయాన్నే చేసే వ్యాయామం రోజంతటికీ కావాల్సిన శక్తిని, ఉత్సాహాన్ని అందిస్తుంది. అయితే ఇక్కడ ఒక విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. ఉదయం లేవగానే కొంతమంది అధిక బరువులెత్తడం, ఇతర కఠినమైన వ్యాయామాలు చేయడం వంటివి చేస్తుంటారని, ఇవి కండరాల ఆరోగ్యానికి అంత మంచివి కావని చెబుతున్నారు. ఎందుకంటే రాత్రి నిద్రపోయే సమయంలో శరీరంలో పెద్దగా కదలికలు లేకపోవడంతో ఉదయం లేచే సమయానికి కండరాలు, ఎముకలు బిగుసుకుపోతాయని పేర్కొంటున్నారు. కాబట్టి, వీటిని వెంటవెంటనే కదిలించడం, ఒకేసారి ఎక్కువ బరువులెత్తడం, కఠినమైన వ్యాయామాలు చేయడం కాకుండా.. నెమ్మదిగా కదిలించే ప్రయత్నం చేయాలని తెలియజేస్తున్నారు. ఇందుకోసం వ్యాయామానికి ముందు కాసేపు వార్మప్ చేయడం, యోగా, ధ్యానం వంటివి చేయడం మంచిదంటున్నారు. దీంతో కండరాలు రిలాక్సయ్యే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నారు. ఆపై అసలైన వ్యాయామ రొటీన్‌ని పాటించొచ్చని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఈ లక్షణాలు కనిపిస్తే - మెనోపాజ్? దశ మొదలైనట్లేనట!

- ఈ దశలో పలు శారీరక, మానసిక

సమస్యలు - అశ్రద్ధ చేయొద్దంటున్న నిపుణ్ను



రాత్రిళ్లు ఉన్నట్టుండి నిద్రలోనే చెమటలు పడతాయి. మానసికంగా గందరగోళం అనిపిస్తుంది. ఈ సమయంలో ఎవరైనా పలకరించినా చిరాకొస్తుంది! మెనోపాజ్?కు చేరువవుతోన్న మహిళల్లో ఇలా చాలానే సమస్యలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, వీటి గురించి స్పష్టమైన అవగాహన లేకపోవడం వల్ల జనాలు ఆందోళన చెందుతుంటారు. ఈ క్రమంలో మెనోపాజ్ కు చేరువవుతున్న వాళ్లలో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం! ఈ లక్షణాలతో మెనోపాజ్? సమయంలో కొన్ని లక్షణాలు కనిపిస్తుంటాయని నిపుణులు చెబుతున్నారు. వాటి ద్వారా మెనోపాజ్ దశకు చేరుకున్నావని గుర్తించొచ్చని అంటున్నారు. వీటిల్లో కొన్ని లక్షణాలు ఒక్కసారిగా దాడి చేస్తే.. మరికొన్ని ఆలస్యంగా మొదలవుతాయని పేర్కొంటున్నారు. ఉన్నట్టుండి మొదలయ్యే లక్షణాల్లో.. శరీరమంతా లేదా కొన్ని భాగాల్లో (తల, మెడ, ఛాతీ దగ్గర) చర్మం అంతా కందిపోయినట్టు ఎర్రగా తయారవుతుందట. ఈ భాగాల్లో చాలా వేడిగా కూడా ఉండటంతోపాటు చెమటలు కారిపోతూ ఉంటాయని చెబుతున్నారు. వీటిని 'హాట్? ఫ్లషెస్' అంటారు. రాత్రిళ్లు చెమటలు పట్టడం, నిద్ర పట్టకపోవడం లాంటి లక్షణాలు కూడా కనిపిస్తాయని అధ్యయనం పేర్కొంది. ఇలా ఎక్కువసార్లు జరగడం వల్ల దాని ప్రభావం రోజువారీ అలవాట్లపై పడుతుందంటున్నారు నిపుణులు. దీంతో చిరాకు, కోపం, అసహనం లాంటివి పెరిగిపోతూ ఉంటాయని వివరిస్తున్నారు. ఇలాంటి లక్షణాలు ఎక్కువగా ఉన్నప్పుడు డాక్టర్లు ఈస్ట్రోజెన్ హార్మోన్?ని సూచిస్తారు. అయితే, కొన్ని సంవత్సరాల ముందు నుంచే ప్రాణాయామం, ధ్యానం, యోగా లాంటివి చేసే వారిలో ఈ లక్షణాలు తక్కువగా కనిపిస్తాయని వెల్లడిస్తున్నారు. నెలసరిలో తేడా మెనోపాజ్?ని సూచించే మరో లక్షణం నెలసరిలో తేడా కనిపిస్తుందని అధ్యయనం పేర్కొంది. ఈ దశకు ఏడాది, రెండేళ్ల ముందు నుంచి నెలసరి క్రమం తప్పుతుందంటున్నారు నిపుణులు. కొన్నిసార్లు త్వరగా వచ్చేస్తే, మరి కొన్నిసార్లు ఆలస్యంగా రెండు, మూడు నెలలకు ఒకసారి వస్తూ ఉంటుందని చెబుతున్నారు. రక్తస్రావం మరీ ఎక్కువగా లేదా మరీ తక్కువగా ఒక పద్ధతంటూ లేకుండా వచ్చి ఇబ్బంది పెడుతుందని తెలియజేస్తున్నారు. ఒకటి, రెండు నెలలు నెలసరి రాకపోయేసరికి ఒక్కోసారి గర్భం దాల్చామా? అనుకొని చాలామంది భయపడుతూ ఉంటారని పేర్కొంటున్నారు. అలాంటి తేడాలుంటే వెంటనే డాక్టర్?ని సంప్రదించడం మంచిదంటున్నారు. మూత్రనాళ ఇన్ఫెక్షన్లు : మెనోపాజ్ ప్రభావం మూత్రవ్యవస్థ, జననేంద్రియాల పైన కూడా పడుతుందంటున్నారు నిపుణులు. ఎందుకంటే, మెనోపాజ్ ముందు వరకు యోని, మూత్రనాళం, మూత్రకోశాల్లో రిసెప్టర్లు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. ఎప్పుడైతే, ఈస్ట్రోజెన్ తగ్గుతుందో అప్పుడు ఆ కణజాలం బలహీనమై, పొడిబారిపోతుందని పేర్కొంటున్నారు. అదే అసౌకర్యానికి, మంటకు దారితీస్తుందని తెలియజేస్తున్నారు. ఇక మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, కలయిక సమయంలో నొప్పి వంటివి సాధారణంగా వచ్చే సమస్యలే.. డాక్టర్ల సలహాతో వీటిని తగ్గించుకోవచ్చని పేర్కొంటున్నారు. ఈ సమస్యలు సైతం అండాశయాల నుంచి హార్మోన్ల విడుదల ఆగిపోవడం, ముఖ్యంగా ఈస్ట్రోజెన్ స్థాయి తగ్గడం వల్ల కొన్ని సమస్యలు కనిపిస్తూ ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఒళ్లంతా నొప్పులు ఈస్ట్రోజెన్ స్థాయి తగ్గడం వల్ల.. ఎముక సాంద్రత కోల్పోయేలా చేస్తుందని అధ్యయనం పేర్కొంది. ఎముక లోపల క్యాల్షియం, విటమిన్ డి నిల్వలు తగ్గి అవి బలహీనంగా మారతాయంటున్నారు నిపుణులు. దీంతో ఎముకలు క్రమంగా గుల్లబారి మెత్తగా తయారవుతాయని చెబుతున్నారు. కొన్నిసార్లు ఒళ్లంతా నొప్పులుగా అనిపించడం, చిన్న దెబ్బ తగిలినా ఫ్రాక్చర్లు కావడం లాంటివి ఆస్టియోపొరోసిస్?ను సూచిస్తాయని పేర్కొంటున్నారు. ఎముకల సాంద్రత తగ్గకుండా ఈస్ట్రోజెన్?తో పాటు క్యాల్షియం, విటమిన్ డి తీసుకోవాలని తెలియజేస్తున్నారు. ఒకవేళ ఎముకల బలం విపరీతంగా తగ్గితే వాటిని పెంచేందుకు డాక్టర్లు మందులు సూచిస్తారని పేర్కొంటున్నారు. అల్జీమర్స్? సమస్య : మెనోపాజ్? ప్రభావం మానసిక ఆరోగ్యంపై కూడా పడుతుందట. మగవారితో పోలిస్తే ఆడవారిలో అల్జీమర్స్? సమస్య ఎక్కువని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఈస్ట్రోజెన్?కి నాడీ వ్యవస్థను కాపాడే లక్షణం ఉంటుందని చెబుతున్నారు. ఎప్పుడైతే ఆ హార్మోన్? స్థాయి తగ్గుతుందో అల్జీమర్స్ మొదలవుతుందని తెలియజేస్తున్నారు. అలాగే కండరాలు కూడా బలహీనమైపోతాయని పేర్కొంటున్నారు. మెనోపాజ్ చేరువవుతోన్న వాళ్లలో జ్ఞాపకశక్తి లేదా ఏకాగ్రతతో సమస్యలు వస్తాయని అధ్యయనం పేర్కొంది. రక్తనాళాలు సన్నగా మెనోపాజ్? వచ్చే వరకు మహిళలలో గుండెపోటు చాలా అరుదుగా కనిపిస్తుందంటున్నారు నిపుణులు. కానీ, 50 ఏళ్లు దాటిన తర్వాత పురుషులతో సమానంగా మహిళలు కూడా గుండెపోటు ప్రమాదాన్ని ఎదుర్కొంటారని చెబుతున్నారు.



# నిధి మరో పాన్ ఇండియా జాక్ పాట్..!

వీరమల్లు సినిమాకు పవన్ కళ్యాణ్ కన్నా ముందు నిధి బూస్టింగ్ సినిమాకు హెల్ప్ అయ్యింది.

ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ కెరీర్ టాలీవుడ్ మళ్లీ ట్రాక్ ఎక్కేసింది. తెలుగులో మొదటి రెండు సినిమాలు అక్కినేని హీరోలతో చేసి డిజప్పాయింట్ చేసిన అమ్మడు పూరీ డైరెక్షన్ లో ఇస్మార్ట్ శంకర్ సినిమా చేసి అదరగొట్టేసింది. ఐతే ఆ తర్వాత తెలుగు సినిమాలు కాకుండా తమిళ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేసింది. మళ్లీ హరి హర వీరమల్లు, రాజా సాబ్ తో తెలుగులో సందడి చేస్తుంది. సినిమాల కన్నా సినిమా రిలీజ్ టైం లో హీరోయిన్స్ చేసే సపోర్ట్ ఎక్కువ కనబడుతుంది. మేకప్ ఆర్టిస్ట్ తో రోడ్డు పక్కన రాశీ కుస్తీలు నిధి బూస్టింగ్ సినిమాకు హెల్ప్.. వీరమల్లు సినిమాకు పవన్ కళ్యాణ్ కన్నా ముందు నిధి బూస్టింగ్ సినిమాకు హెల్ప్ అయ్యింది. అందుకే నిధిని మళ్లీ మళ్లీ చూడాలని ఉందని తెలుగు ఆడియన్స్ అంటున్నారు. ఈ క్రమంలోనే అమ్మడు ఒక పాన్ ఇండియా క్రేజీ ప్రాజెక్ట్ లో ఛాన్స్ పట్టేసిందని తెలుస్తుంది. నిధి ఇప్పటికే ప్రభాస్ రాజా సాబ్ సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా కూడా అమ్మడికి మంచి బ్రేక్ ఇచ్చేలా ఉంది. నెక్స్ట్ నిధి మరో స్టార్ సినిమా అది కూడా పాన్ ఇండియా బొమ్మ లో అవకాశం అందుకుందట. నిజంగానే అది నిధికి జాక్ పాట్ అని చెప్పొచ్చు. అందులో సోలో హీరోయిన్ గా నిధికి ఆఫర్ వచ్చిందట. అది నిజంగానే అమ్మడికి లక్కీ ఛాన్స్ అని చెప్పొచ్చు. నిధి అగర్వాల్ దూకుడు చూస్తుంటే మళ్లీ తెలుగులో అదరగొట్టేలా ఉంది. సూర్య వాయిస్ ఓవర్ పై విజయ్ కామెంట్స్..! హరి హర వీరమల్లు వల్ల లాభపడ్డ నిధి.. నిధి అగర్వాల్ ఫ్యాన్స్ కి ఈ ఆఫర్లు సర్ ప్రైజ్ చేస్తున్నాయి. ఇంతకీ నిధిని ఓకే చేసిన పాన్ ఇండియా సినిమా ఏంటి.. ఆ స్టార్ హీరో ఎవరన్న డీటైల్స్ త్వరలో తెలుస్తాయి. హరి హర వీరమల్లు వల్ల లాభపడిన వారిలో నిధి అగర్వాల్ ఒకరు. సినిమాలో ఆమె రోల్ చాలా తక్కువే సేపు ఉన్నా కూడా అంతకు తగిన ఇంపాక్ట్ చూపించింది. ఐతే వీరమల్లు క్రేజ్ ఆఫ్ స్క్రీన్ పై నిధి ఇమేజ్ ని పెంచింది. ఒక్కసారిగా నిధి గురించి సోషల్ మీడియాలో హంగామా మొదలైంది. సో నిధి ఈ జోష్ రాజా సాబ్ కి కూడా కొనసాగిస్తే మాత్రం తెలుగు ఆడియన్స్ ఆమెను టాప్ లెవెల్ కి తీసుకెళ్లినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని చెప్పొచ్చు.

# సూర్య వాయిస్ ఓవర్ పై విజయ్ కామెంట్స్..!

విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా ప్రమోషన్స్ జోరు పెంచాడు. రిలీజ్ ఇంకా రెండు రోజులు మాత్రమే ఉంది.



విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా ప్రమోషన్స్ జోరు పెంచాడు. రిలీజ్ ఇంకా రెండు రోజులు మాత్రమే ఉంది. ఈ టైం లో విజయ్ దేవరకొండ సాధ్యమైనంత వరకు ప్రమోట్ చేస్తున్నాడు. లేటెస్ట్ గా నేడు కింగ్ డమ్ తమిళ్ ప్రమోషన్స్ లో పాల్గొన్నాడు విజయ్. అక్కడ కింగ్ డమ్ టీజర్ కి వాయిస్ ఓవర్ ఇచ్చిన కోలీవుడ్ స్టార్ సూర్య గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు విజయ్ దేవరకొండ. సూర్ పవర్ ఫుల్ వాయిస్.. కింగ్ డమ్ టీజర్ కి వాయిస్ ఓవర్ కావాలని అన్నప్పుడు తెలుగులో ఎన్టీఆర్ అన్న చేశాడు. తమిళ్ లో ఒక పవర్ ఫుల్ వాయిస్ కావాలంటే గౌతం సూర్య అన్న పేరు చెప్పాడు. ఆ టైం లో తాను సూర్య అన్నకి కాల్ చేసి గౌతం తిన్ననూరి సినిమా టీజర్ గురించి చెప్పి అతనికి నో చెప్పమని చెప్పా.. కానీ సూర్య అన్న అదేం లేదు వాయిస్ ఓవర్ ఇస్తానని చెప్పి సపోర్ట్ చేశారు. కింగ్ డం తమిళ్ టీజర్ కి సూర్య అన్న పవర్ ఫుల్ వాయిస్ చాలా ప్లస్ అయ్యిందని అన్నాడు విజయ్ దేవరకొండ. మేకప్ ఆర్టిస్ట్ తో రోడ్డు పక్కన రాశీ కుస్తీలు కాస్త బ్యాక్ కి వెళ్తే సూర్య రెట్రో తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్ కి విజయ్ దేవరకొండ వచ్చాడు. ఆ టైం లో సూర్య తనకు ఇచ్చే సపోర్ట్ గురించి ప్రత్యేకంగా చెప్పాడు విజయ్. కింగ్ డమ్ సినిమా టీజర్ కి తెలుగులో తారక్, తమిళ్ లో సూర్య, హిందీలో రణ్ బీర్ కపూర్ వాయిస్ ఓవర్ ఇచ్చారు. ఆ టీజర్ ఇంపాక్ట్ తోనే కింగ్ డమ్ పై అంచనాలు పెరిగాయి. విజయ్ ఒక సాలిడ్ హిట్ కొట్టాలని.. కింగ్ డమ్ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమా మీద విజయ్ దేవరకొండ చాలా హోప్స్ పెట్టుకున్నాడు. సినిమాతో విజయ్ ఒక మంచి సాలిడ్ హిట్ కొట్టాలని చూస్తున్నాడు. ఐతే కింగ్ డమ్ ప్రమోషనల్ కంటెంట్ చూస్తుంటే మంచి స్టఫ్ ఉన్న సినిమాగానే అనిపిస్తుంది. మరి కింగ్ డం విజయ్ కోరిక నెరవేరుస్తుందా లేదా అన్నది చూడాలి. విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ హీరోయిన్ గా చేసింది. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందించిన ఈ సినిమాలోని అన్ని సాంగ్స్ ఇంకా బిజిఎం మ్యూజిక్ లవర్స్ ని ఎట్రాక్ట్ చేయనున్నాయి.



# విశ్వంభర ప్రపంచమే వేరట!

టీజర్ లోని వీఎఫ్ఎక్స్ కు నెగిటివ్ రెస్పాన్స్ రావడంతో చిత్ర యూనిట్ ఆ టీమ్ ను మార్చి కొత్త వారికి వీఎఫ్ఎక్స్ వర్క్ బాధ్యతల్ని అప్పచెప్పింది.

గత కొన్ని సినిమాలుగా ఫ్లాపుల్లో ఉన్న మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర అనే సోషియో ఫాంటసీ సినిమాతో పాటూ అనీల్ రావిపూడి దర్శకత్వంలో మెగా157ను కూడా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ముందుగా ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమా విశ్వంభర. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్ రిలీజైంది. విశ్వంభరపై భారీ అంచనాలు టీజర్ లోని వీఎఫ్ఎక్స్ కు నెగిటివ్ రెస్పాన్స్ రావడంతో చిత్ర యూనిట్ ఆ టీమ్ ను మార్చి కొత్త వారికి వీఎఫ్ఎక్స్ వర్క్ బాధ్యతల్ని అప్పచెప్పింది. సోషియో ఫాంటసీ సినిమా కావడంతో ఈ సినిమాకు ఎక్కువగా విజువల్ ఎఫెక్ట్స్ అవసరమవుతుంది. చాలా ఏళ్ల తర్వాత చిరూ నుంచి వస్తున్న సోషియో ఫాంటసీ మూవీ అవడంతో విశ్వంభరపై అందరికీ మంచి అంచనాలున్నాయి. మేకప్ ఆర్టిస్ట్ తో రోడ్డు పక్కన రాశీ కుస్తీలు చిరూ సరసన ఐదుగురు భామలు ఇదిలా ఉంటే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో డైరెక్టర్ వశిష్ట సినిమాలోని క్యాస్టింగ్ మరియు కొత్త విషయాలను వెల్లడించారు. విశ్వంభర సినిమాలో మొత్తం ఐదుగురు హీరోయిన్లు నటిస్తున్నారని వశిష్ట కన్ఫర్మ్ చేశారు. అందులో భాగంగానే త్రిష లీడ్ హీరోయిన్ గా నటిస్తుంటే, ఆషికా రంగనాథన్ సెకండ్ హీరోయిన్ గా నటిస్తున్నారని, మిగిలిన ముగ్గురూ కథలో భాగంగా కనిపిస్తారని, ఆ ఐదుగురు హీరోయిన్లూ సినిమాకు చాలా కొత్తదనాన్ని తీసుకొస్తారని వశిష్ట చెప్పారు. సూర్య వాయిస్ ఓవర్ పై విజయ్ కామెంట్స్..! అందుకే అవతార్ తో పోలిక అయితే విశ్వంభర సినిమాను అవతార్ తో పోలుస్తున్న విషయంపై కూడా డైరెక్టర్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. సినిమాలో విజువల్స్ ఆ కామెంట్స్ కు కారణమై ఉంటాయని, కానీ విశ్వంభర కథ, ఆ సినిమా కోసం తాను సృష్టించిన ప్రపంచం మొత్తం వేరే అని స్పష్టం చేశారు. విశ్వంభర రిలీజ్ ఆలస్యమవడానికి కారణం విజువల్స్ ఎఫెక్ట్స్ వర్క్సేనని ఆయన పేర్కొన్నారు. మెగా157కు పూర్తి భిన్నంగా.. అనిల్ రావిపూడితో మెగాస్టార్ చేస్తున్న మెగా157 కథకు, విశ్వంభర సినిమా చాలా భిన్నంగా ఉంటుందని, తాము తీసిన సినిమాపై తాను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నామని, ఎక్కడా ఎలాంటి ప్రెజర్ ఫీలవడం లేదని వశిష్ట చెప్పారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న విశ్వంభరకు పోస్ట్ ప్రొడక్షన్ అయిపోయి, వీఎఫ్ఎక్స్ తనకు నచ్చితే అప్పుడే సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయనున్నట్టు వశిష్ట తెలిపారు. ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే.

# డోస్ పెరిగిన యాక్షన్.. ‘అతి’ కాదు అంతకుమించి..!

కమర్షియల్ సినిమాల్లో యాక్షన్ సీన్స్ ని మాస్ ఆడియన్స్ ఫుల్లుగా ఎంజాయ్ చేస్తారు. ఐతే కొన్నిసార్లు అది శృతిమించినట్టు అనిపించినా ఆడియన్స్ కోసమే కదా అని యాక్సెప్ట్ చేస్తారు. ఐతే అన్ని కమర్షియల్ సినిమాలు ఒక లెక్క అయితే బోయపాటి శ్రీను మాస్ సినిమాలు మరో లెక్క. బోయపాటి యాక్షన్ చెప్పాడంటే సినిమాలో కేవలం యాక్షన్ అంశాలు మాత్రమే అనేలా ఉంటాయి. కథ కథనాల్లో లాజిక్ లు గట్రా ఏవి ఉండవు అంతే. అఫ్కోర్స్ జనాలు చూస్తున్నారు ఆయన చేస్తున్నారు దానిలో తప్పేముంది అనుకోవచ్చు. ప్రొడ్యూసర్స్ గా మారిన డైరెక్టర్స్! బోయపాటి సినిమాలన్నీ యాక్షన్ మేజర్ హైలెట్.. ఐతే సినిమా సినిమాకు బోయపాటి తన మాస్ పంథాని పెంచుకుంటూ వస్తున్నారు. భద్ర సినిమా మంచి కథకు యాక్షన్ తోడైంది.. ఆ తర్వాత బోయపాటి సినిమాలన్నీ యాక్షన్ మేజర్ హైలెట్ అవుతూ వచ్చాయి. ఐతే ఎప్పుడైతే బాలకృష?తో బోయపాటి కాంబో సెట్ అయ్యిందో ఇక ఆ కలయిక నెక్స్ట్ లెవెల్ అనిపించింది. సింహా నుంచి ఈ ఇద్దరి కాంబో సినిమా అంటే చాలు నందమూరి ఫ్యాన్స్ మంచి మాస్ మసాలా ఎంటర్టైనర్ రుచి చూస్తూ వచ్చారు. ప్రభాస్ ‘రాజా సాబ్’.. ప్లాన్ మామూలుగా లేదుగా! అఖండ వరకు బోయపాటి, బాలయ్య సినిమా అంటే మాస్ ఆడియన్స్ కూడా సినిమాలో మిగతా విషయాలు ఎలా ఉన్నా యాక్షన్ సీన్స్ అదుర్స్ అనేలా వచ్చాయి. కానీ లేటెస్ట్ రిలీజ్ అఖండ 2 సినిమా పై మాత్రం విపరీతమైన ట్రోల్స్ వస్తున్నాయి. బోయపాటి బాలయ్య ఈ కాంబోలో వచ్చిన అఖండ 2 తాండవం సినిమా కొన్ని పార్ట్ లో అది కూడా కొన్ని డైలాగ్స్ లో ఓకే అనిపించగా మిగతా అంతా కూడా నథింగ్ న్యూ అనేలా చేసుకుంది. వారికి అఖండ 2 బాగా దొరికేసింది.. ఇక యాక్షన్ సీన్స్ అయితే బాబోయ్ ఏంటిది అనిపించేలా చేశాయి. ఆల్రెడీ బోయపాటి శ్రీను యాక్షన్ సినిమాల్లో కొన్ని సీన్స్ ని మీంబర్స్, ట్రోలర్స్ తెగ ఆడేసుకుంటారు. ఐతే ఇప్పుడు వారికి అఖండ 2 బాగా దొరికేసింది. ఈ సినిమాలో బోయపాటి యాక్షన్ పాళ్లు ఎక్కువవడం వల్ల అతి అనేస్తున్నారు ఆడియన్స్. అఖండ 2 యాక్షన్ అదే మాస్ అతిపై విపరీతమైన ట్రోల్స్ జరుగుతున్నాయి. ఉస్తాద్ ‘దేఖ్లేంగే సాలా’.. పవన్ స్టైలిష్ స్టెప్పులు అదుర్స్.. యాక్షన్ సినిమాలు అవసరమే.. నిజంగానే ఒక మాస్ కటౌట్ కి సరైన యాక్షన్ సీన్స్ పడితే నెక్స్ట్ లెవెల్ ఉంటుంది. కానీ అది ఆడియన్స్ యాక్సెప్ట్ చేసేలా ఉండాలి కానీ వాళ్లకి డౌట్ వచ్చేలా చేయకూడదు. ముఖ్యంగా అసలు ఇది ఎలా పాజిబుల్ అనే సీన్స్ ఒకటి రెండు వస్తే పర్లేదు. కానీ సినిమా అంతా అలానే ఉంటే మాత్రం ఒక రేంజ్ లో ట్రోల్స్ ఫేస్ చేయాల్సి వస్తుంది. ప్రస్తుతం అఖండ 2 సినిమా ఒక ట్రోలింగ్ పాయింట్ అయ్యింది. నందమూరి ఫ్యాన్స్ కి ఈ సినిమాలో బాలయ్య యాక్షన్, డైలాగ్స్ చూసి ఆహా అనేస్తుండగా కామన్ ఆడియన్స్ మాత్రం డిజప్పాయింట్ అయ్యారు. ఐతే సినిమాలో యాక్షన్ సీన్స్ ని ట్రోల్స్ చేస్తూ సోషల్ మీడియాలో హంగామా చేస్తున్నారు నెటిజెన్లు.



# నో చీటింగ్.. 21 ఏళ్ల ఏజ్ లో శివాత్మిక ఎలా ఉందంటే?

**కానీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటోంది అమ్మడు. తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ లో టచ్ లో ఉంటూ సందడి చేస్తుంటోంది.**



టాలీవుడ్ సీనియర్ హీరో రాజశేఖర్ కుమార్తెలిద్దరూ సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. శివాత్మిక, శివానీలు.. ఇప్పటికే హీరోయిన్స్ గా తెరంగేట్రం చేశారు. దొరసాని సినిమాతో హీరోయిన్ గా కెరీర్ ను స్టార్ట్ చేసిన శివాత్మిక.. డెబ్యూతో మంచి ప్రశంసలు అందుకుందనే చెప్పాలి. విమర్శకులు కూడా పొగడ్తలు కురిపించారు. ఆ సినిమాకు గాను సైమా ఉత్తమ నూతన నటి అవార్డు కూడా గెలుచుకున్న శివాత్మిక.. డెబ్యూతో అనుకున్న రేంజ్ లో హిట్ ను మాత్రం సొంతం చేసుకోలేకపోయారు. ఆ తర్వాత కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు.. అక్కడ పలు సినిమాల్లో యాక్ట్ చేసింది. ఆనందం విలయదుం వీడు, నితమ్ ఒరు వానం సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మేకప్ ఆర్టిస్ట్ తో రోడ్డు పక్కన రాశీ కుస్తీలు కానీ అనుకున్నంత గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. తెలుగులో బ్రహ్మానందం లీడ్ రోల్ లో నటించిన పంచతంత్రం, కృష్ణవంశీ దర్శకత్వంలో తెరకెక్కిన రంగ మార్తాండ సినిమాల్లో యాక్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మూవీస్ కు గ్యాప్ ఇచ్చినట్లు ఉంది. రెండేళ్లలో ఆమె నటించిన ఒక్క మూవీ కూడా రిలీజ్ కాలేదు. కానీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటోంది అమ్మడు. తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ లో టచ్ లో ఉంటూ సందడి చేస్తుంటోంది. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పోస్టులు పెడుతూ ఉండే శివాత్మిక.. తాజాగా పెట్టిన క్రేజీ పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. అభిమానులను, నెటిజన్లను తెగ ఆకట్టుకుంటోంది. సూర్య వాయిస్ ఓవర్ పై విజయ్ కామెంట్స్..! కొద్ది రోజులుగా ఇన్ స్టాగ్రామ్ లో చీట్ చేయకుండా 21 ఏళ్ల వయసులో ఎలా ఉన్నారో పిక్స్ పోస్ట్ చేసే విషయం ట్రెండ్ గా మారిన సంగతి విదితమే. చాలా మంది యూజర్స్.. తమ పిక్స్ ను పోస్ట్ చేస్తున్నారు. ఆ ట్రెండ్ నే ఇప్పుడు శివాత్మిక కూడా ఫాలో అయ్యి రెండు పిక్స్ పోస్ట్ చేసింది. అందులో ఒక పిక్ లో పింక్ చీరలో ట్రెడిషనల్ గా కనిపించింది. మరో ఫొటోలో గాగ్రా చోలీలో ఉన్న శివాత్మిక.. తన నిజాయతీ ప్రదర్శించిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఎలాంటి ఫిల్టర్స్ లేకుండా అప్పుడు పిక్స్ ను నిజాయతీగా షేర్ చేసిందని చెబుతున్నారు. ఫొటోస్ సూపర్ అని అంటున్నారు. కాగా, తన కొత్త సినిమాను అమ్మడు ఎప్పుడు అనౌన్స్ చేస్తుందో వేచి చూడాలి.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com